PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

పూర్వ సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి : 76 సంచిక :52 30.12.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

న్యూ ఇయర్ బిరియాని బొనాంజా!

3 Kg. ఫ్యామిలీ ప్యాక్

(మళ్ళీ వాడుకునే కంటైనర్‌తో సహా)
600 ఎం.ఎల్. పెట్‌బాటిల్
500 ఎం.ఎల్.ఫ్యామిలీ ప్యాక్ ఐస్‌క్రీమ్
బిరియానీ స్వీట్ పూర్తిగా **ఉచితం**

చికెన్ బిరియాని Rs.299/- / మటన్ బిరియాని Rs.349/-

ఈ అవకాశం తేది 31.12.2005 మరియు 01.01.2006
రాత్రి 7.30 ని. నుండి మాత్రమే

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

అసమ్మతికి స్వల్ప విరామం!

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు వల్ల హైదరాబాద్ నగరానికి నీటి కరవు ఏర్పడుతున్నది అనే నెపంతో అసమ్మతి నెగడు రాజేసిన పి.జనార్దనరెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డిలను ఢిల్లీ పెద్దలు పిలిపించి మందలించారని వార్తలు వచ్చాయి. శశిధర్‌రెడ్డిని నేరుగా సోనియా గాంధీయే పిలువనంపిందని; పిజెఆర్‌తో దిగ్విజయ్‌సింగ్ మాట్లాడారని సమాచారం. మూడు వారాలలో ఇక్కడ ఎఐసిసి ప్లీనరీ సమావేశాలు పెట్టుకుని, రాష్ట్ర ప్రభుత్వం పైన స్వంత పార్టీ శాసనసభ్యులే విమర్శలకు దిగడం మంచి పద్ధతి కాదని దిగ్విజయ్‌సింగ్ అన్నాడట. అట్లయితే సరే, ప్లీనరీ ముగిసే వరకు నోరు కట్టేసుకుని వుంటాను, ఆ తర్వాత ఇదే అంశం మళ్లీ మాట్లాడుతాను అన్న ధోరణిలో విలేకరులతో ముచ్చటించాడు పిజెఆర్.

పోతిరెడ్డిపాడు, జంట నగరాల అభివృద్ధి వంటి అంశాల గురించి మాత్రమే వీరు మాట్లాడుతున్నప్పటికీ, వారి ఆంతర్యం మాత్రం వైఎస్ కాళ్ల క్రిందకు నీళ్లు తేవడం అన్నది స్పష్టం. తనను కావాలనే నిర్లక్ష్యం చేశారని; మంత్రి పదవి ఇవ్వకుండా తొక్కి పెట్టారని; 1994 ఎన్నికలలో కేవలం 26 మంది ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని గడగడలాడించి, రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల వాతావరణం ఏర్పడడానికి ప్రధాన కారకుడైన తనను ఇంతగా వెనక్కు నెట్టడం అన్యాయమని పిజెఆర్ ఆవేదన. తానొక్కడే ముందుకు కదిలితే వైఎస్‌లెక్క చేయడని; తన వెంట ఎవరూ రారని ఆయనకు తెలుసు. అందుకే తెలివిగా మర్రి శశిధర్ రెడ్డిని రంగంలోకి దింపాడు. శశిధర్‌రెడ్డికి రాష్ట్రంలో మంత్రి పదవిపై ఎటువంటి మోజూ లేదు. వైఎస్ ప్రభుత్వంలో మంత్రిగా వుండడం ఇష్టమే లేదాయనకు. తన తండ్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి వైఎస్ ఎన్నో తప్పుడు మార్గాలు అనుసరించారని ఆయన కోపం. తన తండ్రి కాళ్ల క్రింద మంట పెట్టిన వాడికి తాను కనీసం పొగరుచి అయినా చూపించాలన్నది శశిధర్ రెడ్డి ప్రయత్నం. అయితే రాజకీయం కాచి వడబోసిన వాడు కాబట్టి, ఎంతో తెలివిగా జంటనగరాల అభివృద్ధి మంత్రం పటిస్తున్నాడు. సిటీకి చెందిన అన్ని పార్టీల ఎమ్మెల్యేలను కలుపుకుని సమావేశాలు పెడుతున్నాడు. వీరి బృందానికి హైదరాబాద్ క్లబ్ అని, జింజర్ గ్రూప్ అని పేర్లు ప్రచారానికి వచ్చాయి - వీరికి.

ఢిల్లీ పెద్దలు అసమ్మతిని అంగీకరించే పరిస్థితి లేదని; వీరికి చీవాట్లు తప్పవని అందరూ భావించారు. అయితే విచిత్రంగా రోజు రోజుకూ వీరు నడుపుతున్న హైదరాబాద్ క్లబ్‌లో సభ్యత్వాలు పెరిగి పోతున్నాయి. సిటీకే చెందిన రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మూడు రోజుల క్రితం వీరు జరిపిన సమావేశానికి హాజరైనారు. ఆయనకూ వైఎస్ మీద చాలా రోజుల నుంచి కోపం వుంది. ఒకటి రెండు సార్లు చిన్న చిన్న విమర్శలు చేశారు. అయితే అవి విని సోనియా గాంధీ చిరాకు పడిందని; పిలిచి అక్షింతలు వేసిందని ప్రచారం జరిగింది. అప్పటి నుంచి ఆయన నోరు గట్టిగా మూసేసుకుని వుంటున్నాడు. ఇప్పుడు వీరిద్దరితో కలిసి మరొకసారి నోరు విప్పాడు. మరొక సంచలనాత్మక పరిణామం, ఈ జింజర్ గ్రూప్ సభ్యులకు కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి దీవెన దొరకడం. వైఎస్ అయిష్టులలో జైపాల్‌రెడ్డి కూడా ఒకరు. అయితే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు దూరంగా వుండడం ఆయన రాజకీయ శైలి. కానీ ఇటీవల కొంతకాలంగా ఆ నిగ్రహం పాటించడం లేదు. ఢిల్లీకి వచ్చే వారందరి దగ్గరా వైఎస్ పట్ల చెణుకులు విసురుతూ తన అంతరంగం చెప్పకనే

తరువాత 6వ పేజీలో

చంద్రబాబుకు జ్ఞానోదయం

తెలుగుదేశంలో ఏ సమావేశం జరిగినా చంద్రబాబు ఏక పాత్రాభినయం మాత్రమే కన్పిస్తున్నది. అది మహానాడు కానీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం కానీ, మామూలు సమావేశం కానీ, ఉపోద్ఘాతం నుంచి తుది పలుకుల వరకు మైక్ ఆయన చేతిలోనే వుండడం అలవాటు. అయితే గత వారం జరిగిన పార్టీ రాష్ట్ర సమావేశంలో ఆయన ముక్తసరిగా నాలుగు తొలి పలుకులు పలికి, ఉపన్యాసాల బాధ్యత తతిమా నేతలకు వదిలిపెట్టారు. వారు చెప్పినదంతా సావధానంగా విన్నారు. తమ నేతలో వచ్చిన ఈ మార్పు చూసి ఆశ్చర్య పోయారందరూ. ఆయనకు ఇన్నాళ్లకు జ్ఞానోదయం అయ్యిందని సంతసించారు కూడా.

రోశయ్య గారి వైరాగ్యం!

వైఎస్ మంత్రివర్గంలో అందరి కంటే సీనియర్ కొణిజేటి రోశయ్య. వైఎస్ కంటే కూడా ఆయన రాజకీయ అనుభవమే ఎక్కువ. అందువల్లనే అటు అసెంబ్లీలో కానీ, ఇటు పాలనా పరంగా కానీ ఏ సమస్య వచ్చినా రోశయ్య మీదకు నెట్టి తాను హాయిగా నవ్వుకుంటూ వుండిపోతున్నాడు ముఖ్యమంత్రి. ఏ అంశం మీద మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినా, ఛైర్మన్ రోశయ్య గారే. పల్లెబాట, రాజీవ్‌బాట, నగరబాట అని హెలికాప్టర్ ఎక్కి ఎక్కడెక్కడికో వెళ్లి, ఎవరు ఏది అడిగితే అది హామీ ఇచ్చి వచ్చేయడం వైఎస్ వంతు; ఆ తర్వాత ఆ హామీ అమలుకు డబ్బెక్కడ నుంచి తేవాలో అర్థం కాక జుట్టు పీక్కోవడం రోశయ్య గారి వంతు. దేముడు దయతలచి జుట్టన్నదే లేకుండా

తరువాత 7వ పేజీలో

నెల్లూరు ప్రజల పత్రిక - నిజాల నిప్పు కణిక

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

మీ ఆశలకు ఇప్పుడు జమీన్‌రైతు

గొడుగు పట్టింది

చందా ఒకటే - లాభాలు రెండు

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "2 ఫోల్డ్" గొడుగు ఉచితం



కేవలం రూ.150లు

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి
ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!
(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)



జమీన్‌రైతు

రాజకీయ వివాదానికి రాజకీయ మందు

చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శరాఘాతాలు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

MYTHRI DENTAL CLINIC

మా ప్రత్యేకతలు: ◆ పిప్పి పళ్లకు మరియు చిగురు వ్యాధికి వాటి లక్షణాలను బట్టి, వాటి తీవ్రతను బట్టి చికిత్స ◆ విరిగిన పళ్లను తిరిగి యథాస్థితికి తెచ్చుటకు అత్యాధునిక చికిత్స, ◆ ఎత్తు పళ్ళు, వంకర పళ్లను క్రమముగా చేయు చికిత్స, ◆ పళ్లు ఊడిపోయిన వారికి కృత్రిమ దంతాలు అమర్చుట.

ప్రతి నెలలో ఒక రోజు బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ డెంటల్ సర్జన్ డా॥ టి. అశోక్ MDS(Ortho) గారితో అపాయింట్‌మెంట్ సౌకర్యం కలదు.

డా॥ ఎ.నరేంద్రనాథ్ BDS
డెంటల్ సర్జన్

డా॥ శ్రీమతి ఎ.సునీత BDS
డెంటల్ సర్జన్

మైత్రి డెంటల్ క్లినిక్

ఫస్ట్‌ఫ్లోర్, జి.ఆర్.ఆర్.కాంప్లెక్స్, వెంకటరమణ థియేటర్ ఎదురుగా
2341840, 98858 22475

పాపం పండిన ఉమాపతి

నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ చార్జ్ తీసుకున్న ఉమాపతి యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు వన్నిన వలలో చిక్కుకపోయాడు. 24వేది మధ్యాహ్నం తన ఇంట్లోనే గంగిశెట్టి సురేంద్రబాబు అనే కాంట్రాక్టర్ నుంచి 50వేల రూపాయల లంచం తీసుకుంటూ దొరికిపోయాడాయన. పాపం పండడం అంటారే, అదే ఇది. లంచావతారానికి ప్రతిరూపం ఉమాపతి. నెల్లూరుకు కమిషనర్‌గా వచ్చినప్పటి



నుంచి ఆయన అవినీతి కథలు కథలుగా విన్నదుతూనే వుంది. ఒక్క అవినీతే కాదు, అబందర పాలనకు కూడా పెట్టింది పేరు. పాకిపని వారికి కూడా జీతాలివ్వకుండా, కోట్లకు కోట్లు కొల్లగొట్టుక పోవడంలో ఆయన ఘనా పటిమ వేనోళ్లా పలుకుతూ వుంది చాలాకాలం నుంచి. రాజకీయ వాదుల అండ, ఉన్నతాధికారుల మద్దతు పుష్కలంగా కల్గినవాడు కావడంతో ఎన్ని విమర్శలు చెలరేగినా చింతాకంత చింత కూడా లేకుండా, ఇంతకాలం నిమ్మళంగా వుండగలిగాడు. ఎసిబి రూపంలో ఇపుడా పాపం పండింది. జిల్లా జైలులో ఊచలు లెక్క పెడుతున్నాడు.

గంగిశెట్టి సురేంద్ర అనే ఈ కాంట్రాక్టర్ మునిసిపాలిటీలో 15 పనులు చేశాడట. వాటికి గాను 26లక్షలా 38వేల రూపాయల బిల్లు ఇవ్వవలసి వుంది. మునిసిపల్ ఎన్నికల ముందు నుంచీ వాటి కోసం కమిషనర్ చుట్టూ తిరుగుతూ వుండాడట. అయితే తనకు 5 శాతం కమీషన్ ఇస్తేనే చెక్కు పాస్ చేస్తానని నిక్కచ్చిగా చెప్పాడట ఉమాపతి. ఎంత బ్రతిమలాడినా ఆయన ఒక్క పర్సెంట్ కూడా క్రిందకు దిగలేదు. సాధారణంగా పనులు వచ్చినపుడు అగ్రిమెంట్ చేసే సమయంలోనే కమిషనర్లకు లంచం ఇచ్చేస్తారు కాంట్రాక్టర్లు. ఇంజనీర్లకు ఎంబుక్ వ్రాసినపుడు ఇస్తారు. స్థానిక కౌన్సిలర్ పని చేతికి అందిన రోజే పర్సంటేజీ తీసుకుంటాడు. ఇదంతా యాంత్రికంగా జరిగిపోతూ వుంటుంది. బిల్లు తయారై, చెక్కు ఇచ్చే సమయంలో ఆఫీసు సిబ్బందికి చిల్లర డబ్బులు ఇవ్వడం తప్ప పెద్దగా పర్సంటేజీ పంపకాలు వుండవు. కానీ ఉమాపతి ఆ దశలోను తనకు లంచం ఇచ్చి తీరాలని పట్టు పట్టడంపై కాంట్రాక్టర్లలో తీవ్రమైన అసంతృప్తి రగులుతూ వున్నింది. ఆ కడుపు మంటతోనే గంగిశెట్టి సురేంద్ర, ఎసిబి అధికారుల శరణుజొచ్చినట్లున్నాడు. కార్పొరేషన్‌లో పనులు చేసుకుని బ్రతికే కాంట్రాక్టర్ అదే కార్పొరేషన్ కమిషనర్‌ను ఎసిబికి పట్టించడం అనేది నమ్మలేని విషయం. ఒకసారి ఆ ముద్ర పడితే ఇక మరే అధికారీ తనకు పనులు ఇవ్వడు, సహకరించడు అనే భయంతో సాధారణంగా కాంట్రాక్టర్లు ఇటువంటి వాటికి దూరంగా వుంటారు. ఆ భయాన్ని కూడా అధిగమించి ఎసిబి వారి వద్దకు వెళ్లాడంటే, కాంట్రాక్టర్లను ఉమాపతి ఎంతగా వేధించుక తిన్నాడో అర్థం చేసుకోవచ్చు.

నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఉమాపతి ఎసిబి అధికారులకు దొరికితే ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఇరకాటంలో పడిపోయాడు. స్వయంకృతాపరాధం అంటే ఇదే.

మోకాలి మీద తంతే మూతి పళ్లు రాలినట్లు, కమిషనర్ ఉమాపతి అవినీతి నిరోధక అధికారులకు దొరికితే, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఇరకాటంలో పడిపోయాడు. స్వయంకృతాపరాధం అంటే ఇదే. ఉమాపతి అరాచక తత్వాన్ని కార్పొరేషన్ ఎన్నికలలోనే గమనించిన జిల్లా కలెక్టర్ రవిచంద్ర, ఆయన్ను ఎన్నికల విధుల నుంచి తప్పించారు. అప్పటికే ఆయన చరిత్ర బయటపడితం. కాగల కార్యం గంధర్వులు తీర్చారనుకుని, ఆయన్ను అటు నుంచి అటే సాగనంపి వుంటే, ఈ రోజు ఎమ్మెల్యేలకు సంకటం వుండేది కాదు. కానీ ఎందువల్లనో ఉమాపతి చరిత్ర బాగా తెలిసి కూడా, ఎన్నికలు కాగానే, ఆయన్ను మళ్లీ ఇదే స్థానంలో నియమింప చేయడానికి తన పలుకుబడి నంతా వాడాడు వివేకానందరెడ్డి. ఎన్నికల సమయంలో తనను రాజకీయంగా అప్రతిష్ట పాలు చేయడానికి ఉమాపతి తోడ్పాడారన్న అభిప్రాయం ఏర్పడ్డంది వివేకాలో. అందువల్ల అతడిని తిరిగి తెచ్చిందడం తన రాజకీయ ప్రతిష్ట పెంచు తుందని భావించినట్లున్నారు. అదెంత ఖరీదైన పొరపాటో ఇపుడు అర్థమై వుండాలి. ఉమాపతి నెల్లూరులో వుండగలగడం వివేకానందరెడ్డి మద్దతు వల్లనే అన్నది అందరికీ తెలిసిన నిజం. ఆయన


తరువు ఆ పేజీలో


చౌదరి పేరు చెప్తే హడల్

పేరు చెప్తే పసి పిల్లలు పాలు త్రాగరు అంటారే, అటువంటివాడు నెల్లూరు ఎసిబి డిఎస్పీ దివిఎస్ఆర్ చౌదరి. ఆయన పేరు చెప్తే జిల్లాలో ఏ ప్రభుత్వ అధికారి కూడా కనీసం నీళ్లు కూడా త్రాగలేని పరిస్థితి. సహజంగానే ఎసిబి శాఖ అంటే ప్రభుత్వోద్యోగులలో కొంత భయం వుంటుంది. ఆ భయాన్ని అద్దం పెట్టుకుని, అందులో పనిచేసే వారు లాభ పడుతూ వుంటారు. అవినీతి నిరోధక శాఖ అవినీతికి అతీతమేమీ కాదు. కానీ చౌదరి గారు డిఎస్పీగా వచ్చిన పుటి నుంచి పరిస్థితి మారిపోయింది. నిజాయితీ విషయంలో నిప్పు కణిక వంటి వాడాయన. నిప్పు కణికైనా పైన నుసి చేరుతుంది కానీ, చౌదరి గారిని వేలెత్తి చూపడానికి తప్పు దొరకదు. అవినీతికి సంబంధించి ఆయన వద్ద ఒకసారి ఫిర్యాదు పర్చింది అంటే, ఇక ఆ ప్రుద్యోగి ఉద్యోగానికి సూకలు చెల్లిపోయినట్లే లెక్క. ఎంత పెద్ద వాళ్ల ఎంత పట్టిడి తెచ్చినా వెనక్కు తగ్గే అలవాటు లేదు. సిఫార్సులు దగ్గరకే రానివ్వరు. అట్టని అహంకారం కప్పం కాదు. పోలీసు పొగరు అసలే వుండదు. ఎంత నెమ్మదిగా మాట్లాడుతాడో అంత కఠినంగా చర్యలు తీసుకుంటాడు.

అంతటి దృఢ స్వభావి కాబట్టే నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వంటి వున్నతాధికారిని వలలో వేయగలిగాడాయన. ఈ విషయంలో ఆయన మీద ఎటువంటి ఒత్తిడులు వచ్చి వుంటాయో ఊహించుకోవచ్చు. మరొకరు ఆ స్థానంలో వుంటే పరిస్థితి వేరుగా వుండేది. చౌదరి వంటి నిజాయితీపరులు పోలీస్ శాఖలో ఇంకా మిగిలి వుండడం ఆశ్చర్యకరం. ఆయనకు మా అభినందనలు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు





2006 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సిరిసంపదలు, సుఖశాంతుల వెలుగు దివ్వెలు వెలిగించాలని కోరుకుంటూ

నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలియజేస్తున్నాను.

పి.టి.జగన్నాథన్

ఛేర్మన్: శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం
బిలకోటక్షేత్రం, కొండ బిట్రగుంట,
బోగోలు మండలం, నెల్లూరు జిల్లా.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం, బిలకోటక్షేత్రం, కొండ బిట్రగుంట, బోగోలు మండలం నందు తేది 10.1.2006 మంగళవారం ముక్కోటి సందర్భంగా జరిగే లక్ష పూజలో పాల్గొని భక్తులు అష్టైశ్వర్యాలు పొందగలరు. ఈ పూజలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోమనవి.

బహిష్కారం సరైన పరిష్కారం

అందరికీ ఇదే తీరులో శిక్ష

ప్రశ్నలకు పైసలు తీసుకున్న పదకొండు మంది ఎమ్పీలకు సభా బహిష్కార శిక్ష విధించడంలో పార్లమెంటు చూపిన చొరవ, వేగం అభినందనీయమైనదే కాదు, అపూర్వమైనది కూడా. రెండంటే రెండు వారాలలో మొత్తం కథ కంచికి చేరింది. టివి ఛానళ్లలో ఎమ్పీల లంచాల కక్కుర్తి దృశ్యాలు ప్రసారమైన క్షణంలోనే, దీనిపై తీవ్రాతి తీవ్రమైన చర్య తీసుకోవాలని లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ చటర్జీ నిర్ణయించాడు. ఆయనలో ఆ దృఢ సంకల్పం చూసిన పాలక, ప్రతిపక్ష నేతలు, ఆయన నిర్దేశించిన మార్గంలో వడివడిగా అడుగులు వేయడం తప్ప మారు మాట్లాడలేక పోయారు. ఏ నిర్ణయం తీసుకోవడానికైనా పార్లమెంటుకు సంపూర్ణ అధికారాలున్నాయి కాబట్టి; ఒక్క రాజ్యాంగ స్ఫూర్తి తప్ప మరి దేనికీ భయపడవలసిన, సంకోచించవలసిన అగత్యం లేదు కాబట్టి, అంత శీఘ్రంగా తుది తీర్పు ప్రకటించారు. పార్లమెంటు నిర్ణయానికి అప్పీల్ కూడా లేదు కాబట్టి, ఆ తీర్పును శిరసావహించడం తప్ప, వేరే గత్యంతరం లేకపోయింది దోషులైన ఎమ్పీలకు. సోమనాథ్ చటర్జీ కాక, వేరే ఇతరులెవరు స్పీకర్ స్థానంలో వుండినా ఈ కథకు ఈ ముగింపు లభించి వుండదు అన్నది స్పష్టం. జాతిని నడిపించే నేతలలో నైతిక సామర్థ్యం వుంటే జాతికి ఎంత మేలు జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ఇదొక మంచి ఉదాహరణ. భవిష్యత్తులో మరే ఎమ్పీ కూడా లంచం అడిగే ముందు ఒకటికి పదిమార్లు ఆలోచించుకోవలసిన భయానక పరిస్థితి కల్పించారు సోమనాథ్ చటర్జీ. తిరుగులేని గుణపాఠం నేర్పారు.

అవినీతి పట్ల అనుసరించవలసిన కఠిన వైఖరి విషయంలో ఆయన నెరపిన మార్గదర్శకత్వం తతిమా అన్ని రంగాలకు కూడా విస్తరించవలసిన అవసరం ఎంతైనా వుంది. లంచాల కక్కుర్తి అనేది ఒక్క పార్లమెంటు సభ్యులకు మాత్రమే పరిమితమై లేదు. సమాజంలోని అన్ని రంగాలను చెద పురుగు వలె ఆశించి వుంది అది. రాజకీయాలలో, పాలనా యంత్రాంగంలో అవినీతి అనేది ఒక భాగంగా మారిపోయింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ నుంచి కేంద్రమంత్రి వరకు అక్రమ మార్గాలలో ఆర్జన తమ హక్కు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. తాలూకాఫీసు జవాన్ నుంచి క్యాబినెట్ సెక్రటరీ వరకు బల్ల క్రింద చేతులు చాచడం తమ విధులలో ఒక భాగంగా పరిగణిస్తున్నారు. విజిలెన్స్ విచారణలు, ఎసిబి దాడులు, సిబిఐ కేసులు వారిని భయపెట్ట లేక పోతున్నాయి. పోతున్నాయి. చట్టా నియంత్రించలేక అందుకు కారణం. లలోని లోపమే ఒక అధికారి లేదా ఒక మంత్రి అవి నీతికి పాల్పడ్డా దని స్పష్టంగా తెలుస్తూనే వున్నా, అందుకు తగిన ఆధారాలు కనిపిస్తూనే వున్నా, వారిని ఏమీ చేయలేని పరిస్థితి. బీహార్ గడ్డి కుంభకోణం వెలుగులోకి వచ్చి పదిహేనేళ్లయింది. సిబిఐ, పాట్నా హైకోర్టు, చివరకు సుప్రీం కోర్టు కూడా దీని విషయమై ఎంతో శ్రద్ధ చూపాయి. కానీ ఈనాటికీ లల్లూ ప్రసాద్ యాదవ్ నిక్షేపంగా, ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో పదవులు వెలగబెడుతూనే వున్నాడు. జయలలిత, సుఖ్‌రాం, ఎఆర్ అంతులే, నట్వర్‌సింగ్, శిబూసోరెన్, మాయావతి, సతీష్ శర్మ వంటి వారందరికీ చట్టాల నుంచి రక్షణ లభిస్తూనే వుంది. మన రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో పనికి ఆహార పథకం, నీరు-మీరు, జన్మభూమి వంటి పథకాలలో వేల కోట్ల రూపాయల స్వాహా జరిగింది. చివరకు చంద్రబాబు కూడా ఆ విషయం అంగీకరించారు. కానీ ఒక్క సంఘటనలో, ఒక్క రాజకీయ వాది లేదా అధికారి అందుకు బాధ్యత వహించలేదు; శిక్ష అనుభవించలేదు. రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన జలయజ్ఞంలో అధికారులు, కాంట్రాక్టర్లు, రాజ కీయవాదులు కుమ్మక్కై వేల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. కానీ అదేమని ప్రశ్నించే అవకాశం ఇవ్వడం లేదు చట్టాలు. ఎసిబి పన్నే వలలో ఎందరో అధికారులు లంచాలు తీసుకుంటూ, రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి పోతున్నారు. కానీ ఒకటి రెండేళ్ల తర్వాత అదే అధికారులు తిరిగి అదే పదవులలో ప్రత్యక్షం అవుతున్నారు. చట్టాలలో ఎక్కడో వున్న చిన్న చిన్న లోపాలను ఆసరాగా తీసుకుని, అవినీతిపరులు నిరపాయకరంగా బయటపడి పోతుండడం వల్లనే లంచం అంటే భయం లేకుండా పోయింది. హర్షద్ మెహతా, తెల్గీ వంటి వారికి కూడా చీమ కుట్టినంత నొప్పి తెలియనివ్వకుండా కాపాడుతున్న చట్టాలు మనవి.

సోమనాథ్ చటర్జీ చూపిన అద్భుత నైతిక సామర్థ్యం స్ఫూర్తితోనైనా ఈ లోపభూయిష్టమైన చట్టాలను సంస్కరించడం ప్రభుత్వ నేతల బాధ్యత. అవినీతికి పాల్పడినట్లు చిన్న ఆధారం దొరికినా, ఇటు అధికారులను, అటు రాజకీయ వాదులను కూడా కఠినంగా శిక్షించగలిగే, సత్వరం తీర్పు ప్రకటించ గలిగే రీతిలో మన చట్టాలను మార్చుకోవాలి. అవినీతికి పాల్పడిన వాడికి జైలు శిక్షతో పాటు, అతడి ఆస్తి పాస్తులన్నిటినీ ప్రభుత్వ పరం చేసుకొనే వీలు కల్పించాలి. లంచం తీసుకుంటూ దొరికిపోతే జీవితమంతా తిండికి కూడా గతిలేని రీతిలో దరిద్రం అనుభవించక తప్పదన్న భయం వుంటే తప్ప మన సమాజం నుంచి ఈ చెద పురుగును నిర్మూలించడం సాధ్యం కాదు.

జిమ్మిక్కైమ

జిమ్మిక్కైమ

30-12-1955

పేజీలు: 8 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

పెద్దాస్పత్రిలో ఆక్సిజన్ లేదా?

నెల్లూరు పెద్దాస్పత్రిలో నెల రోజులుగా ప్రాణవాయువు (ఆక్సిజన్) లేదట. నేటి ఆధునిక యుగంలో ప్రపంచం మీద మరెక్కడా ఈ విచిత్ర వార్త మీరు వినియుండరు. నోరు జచ్చిన నాయకులు గల ఈ నెల్లూరులో తప్ప.

వకీలు కనుపర్తి శంకరం గారి ధర్మపత్ని గారికి అకస్మాత్తుగా జబ్బు జేసిందట. పెద్దాస్పత్రికి పరుగెత్తుకొంటూ వెళ్లితే ఆక్సిజన్ నెల రోజులుగా లేదని చేతులు వెల్లికల వేశారట. ఇది యే మాత్రం ఓర్చుకోతగిన విషయం గాదు. మా శాసనసభ్యులు యేమంటారో?

అసలు ఆస్పత్రుల విషయాలను గాని, డాక్టర్ల మంచి చెడ్డలను గూర్చి గాని పత్రికలలో విమర్శించరాదన్నాడట మా పెద్ద డాక్టరు గారు. ప్రజాస్వామ్యం ఏమిటో? పబ్లిక్ సర్వెంట్స్ అంటే ఏమిటో? అర్థం తెలుసుకొని, తాత్పర్యం బోధించిన వారెవరూ ఈ విధంగా కూట్టాడరు. ప్రజలే యజమానులని, ఆస్పత్రులకు గాని - డాక్టర్లకు గాని అసలు ప్రభుత్వం నడపడానికే డబ్బు యిచ్చేది ప్రజలని యింతట నైనా తెలుసుకుంటే, ప్రజలు గాని - ప్రజలవాణిగా నడిచే పత్రికలు గాని - విమర్శింపరాదనే మాట వారు అనే వుండరు.

పరిపాలనా యంత్రాన్ని నడిపే ప్రధానులను, అధ్యక్షులనే యే కుక్క గానూ, నక్కగానూ వ్యంగ్య చిత్రాలు వేసి

50 పర్సెంట్ క్రితం సీ ధారం

విదేశాలలో సైతం నిశితంగా విమర్శిస్తున్న పుడు కోనీకిస్కా పరిపాలనా యంత్రంలో ఒక చిన్న చీల వంటి డాక్టర్లను గూర్చి విమర్శింపరాదనడం లౌకికలుప్తం అనాల.

విమర్శలు సహేతుకాలు కాన పుడు ఆక్షేపణీయమే గాని, సహేతుకమైనపుడు విమర్శించక పోవడం ప్రజల పట్ల గొప్ప నేరమే ఔతుంది.

లోక్‌సభలో గాని, శాసనసభల్లో గాని, ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని యింత నిశితంగా విమర్శిస్తారో కొంచెం చూడండి.

సన్మానమెప్పుడు తమ్ము గూర్చిన విమర్శకు యిడుము జూస్తారు. యీదినా లోపం వుంటే అర్థం జూది దిద్దుకోగల్గిన సవరించుకోవడానికి.

మిస్టర్ డాక్టర్ హేమచండర్ గారూ! తమరూ సోషలిస్టిక్ స్పిరిట్‌తో ఆ విధంగా సద్విమర్శలను కాంక్షిస్తారను కొంటాము. మీలో వుండే మంచితన మేదో? చెడ్డతనమేదో? మాకు బాగా తెలుసు. మంచితనానికి మరిమరి నమస్కరిస్తాం. చెడ్డతనముంటే తీవ్రంగా విమర్శిస్తాం. పీటి రెండి తారతమ్యాన్ని గమనించమనీ, పొరపాట్లంటే మమ్ముల సరిదిద్దమని వినయత్వంగా కోరుచున్నాం.

ఇందుకూరుపేట కుంభకోణం

పోతులూరు స్వామి పూర్ణ హృతి పోయి
ఇందుకూరుపేట పంచెమందు
ఎందోమెంటు రెడ్డి, యింత పన్ బోసెరా
విశ్వదాభి వేమ, వినర రామ!

మంత్రి సంజీవరెడ్డి రాక

నీదిదాత సంజీవిరెడ్డి మంత్రి గారు

తొరవ 10వ పేజీలో

పార్లమెంట్‌లో ప్రశ్నలడగడానికి లంచం పుచ్చుకొన్నట్లు నిరూపితమైన ఎమ్పీలను సభ నుంచి బహిష్కరించడం సహేతుకమైన నిర్ణయం. పార్లమెంటరీ చరిత్రలో ఇప్పటి వరకు ఎప్పుడూ తీసుకోని ఈ నిర్ణయం వల్ల జాతి గౌరవం పెరిగింది. భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులు ఇంత నిర్లజ్జగా వ్యవహరించడానికి జంకుతారు. బహిష్కరణ నిర్ణయాన్ని చాలా తక్కువ సమయంలో తీసుకోవడానికి స్పీకర్ సోమనాథ్ చటర్జీ చూపిన చొరవ ప్రశంసనీయం. ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేసిన మీడియాను ప్రభుత్వం సత్కరిస్తే బాగుంటుంది.

కొడవలూరు డాక్టర్ పెంచలయ్య

అవినీతి అంతం చూడాలి

దేశంలో అవినీతి పెచ్చు పెరిగిపోవడం అభిలషీయంకాదు. ప్రజా ప్రతినిధులు మొదలు చిన్న స్థాయి అధికారుల వరకు అవినీతి మార్గాన నడుస్తుండడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మేడిపండులా తయారయ్యింది. దీని పాట్ట పగలకముందే ప్రజలు, అవినీతి అధికారులను ఎసిబి, లోకాయుక్త వంటి సంస్థలకు పట్టివ్వాలి. నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఉమాపతిని పట్టించిన కాంట్రాక్టర్‌కు అభినందనలు.

అవినీతి అధికారులను పట్టించే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపడితే తప్ప ప్రజాస్వామ్య వ్యవస్థ బతికి బట్టకట్టదు.

నెల్లూరు వాస్తు రామచంద్ర

అధికారులు, విసిలు వెధవాయలా?

యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లు, అధికారులను బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించే ప్రజా ప్రతినిధులైన మంత్రులు

జనవాణి

దూషించడం తగదు. ఇటీవల ఒక విసితో పాటు మరొక అధికారిని మంత్రాకరు, యూస్‌లెస్ ఫెలోస్ అనడం బాధాకరం. తప్పు చేస్తే దండించండి. అంతేకాని అవమానించి వారి మనోభావాలను కించపరచడం సహేతుకం కాదు.

హైదరాబాద్ ప్రొ॥నాగరాజారావు

పాఠశాలకు పేరు పెట్టను పాతికేళ్లా?

అనుమసముద్రం పేట గుంపర్ల పాడు గ్రామంలో జడ్పీ హైస్కూల్ ఏర్పాటుకు అప్పటి నేతలు ఆనం సంజీవరెడ్డి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రోద్బలంతో 17వేలు బుడ్డా వెంగళరెడ్డి డిపాజిట్‌గా కట్టారు. ఈ మొత్తం 25వేలుగా చెల్లిస్తే ఆయన పేరు పాఠశాలకు పెడతామంటూ 1979లో దాన్ని చెల్లించారు. అప్పటి నుంచి ఈ పాఠశాలకు దాతపేరు పెట్టమని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే వున్నాం. జిల్లా కలెక్టర్, డిఇఓ, ఆత్మకూరు ఎమ్మెల్యే చదువుల మంత్రి పాఠశాల పేరు మార్చమని సిఫార్సు ఉత్తరాలు వ్రాసిచ్చినా పని

తొరవ 10వ పేజీలో

సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడీమేడ్స్‌పై
50% వరకు
బంపర్ డిస్కౌంట్
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే.
విమల్ జంక్షన్
కావూవీధి, నెల్లూరు.
ఫో 2309199, Cell : 93953 77495



చెన్నై ధరలకే బంగారు అమ్మకాలు
91.6
దక్షిణ భారతదేశంలో అతి తక్కువ వేస్టేజితో అమ్మే ఏకైక సంస్థ
❖ సరికొత్త డిజైన్లు
❖ 100% 91.6 బంగారు ఆభరణాలు
❖ రాళ్ళ ఆభరణాలపై రాళ్ళ తూకం మినహాయింపు
❖ WEIGHT TO RATE ఎక్స్చేంజీ
❖ 91.6 బంగారం వ్యాల్యూ చెక్‌మిషన్
❖ గ్యారంటీ కార్డు
Cost to Cost Sale
CHANDANA BROS
CMR
EXCLUSIVE
Silks & Jewels
AMPLE PARKING
చందన బ్రదర్స్ ప్రక్కన
జి.టి.రోడ్డు, నెల్లూరు
-।- పట్టు -।- ఫ్యాన్సీ -।- డిజైనర్ -।- వర్క్‌శారీస్ -।- చుడీదార్స్ -।- గాగ్రాస్ -।- పంజాబీస్

నెల్లూరు సంగతులు

రక్తనిధిలో జలగలు

నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌కు దబ్బు దాహం పట్టింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారు అది అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లో దబ్బు చెల్లిస్తే లేదా ఎవరైనా సిఫార్సు చేస్తేనే రక్తమిస్తున్నారు. ఈ రెండూ లేని పేదలు కాళ్లు, గడ్డాలు పట్టుకొని ప్రాధేయపడినా రక్తమివ్వడం లేదు. వాస్తవానికి పేద ప్రజలకు, ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతూ రక్తం అవసరమై వచ్చే వారికి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లో ఉచితంగా రక్తమివ్వాలి. కాని నిర్వాహకులు రక్తమివ్వడం లేదు. పెద్దాస్పత్రిలో చికిత్స పొందను వచ్చిన వారి వద్ద కూడా బాటిల్‌కు 800 రూపాయలు వసూలు చేస్తున్నారు. రక్తం రీప్లేస్ చేస్తే 400 రూపాయలు తీసుకొంటున్నారు. ఈ సంస్థ కార్యదర్శికి నగరంలో రెండు పెద్దాస్పత్రులు,

కొరవ 11వ పేజీలో

నక్సల్స్ పేరుతో దాదాగిరి

నెల్లూరు నగరంలో మావోయిస్టుల అనుబంధ సంఘాల పేరుతో చందాల వసూళ్లు మమ్మరం చేశారు. రైతు కూలీ సంఘాలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు ఈ వసూళ్లలో మునిగి తేలుతున్నాయి. ప్రభుత్వ అధికారులు, వ్యాపారులు, విద్యా సంస్థల నిర్వాహకుల వద్ద దబాయించి మరీ ఈ వసూళ్లు చేస్తున్నారు. అవినీతి అధికారులు, వ్యాపారులు వీరి దెబ్బకు భయపడి అడిగినంత ఇచ్చేస్తున్నారు.

ఎస్సీగారు కన్నెయ్యాలి

సక్రమంగా విధులు నిర్వహించే వృద్ధ్యోగులు మాత్రం ఇవ్వకుంటే ఎక్కడ ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని భయపడి చస్తున్నారు. ఐదారు మంది ఒక బృందంగా కారులో వచ్చి తమ సంఘాల సభలు, సమావేశాలు, ఫ్లీనరీలు జరుగుతున్నాయని దబ్బు డిమాండ్ చేస్తున్నారు. 10వేల నుంచి 30వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తూ పదివేలకు తక్కువ తీసు

కొరవ 11వ పేజీలో

ఇది అవినీతికి గర్భగుడి

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి తిష్టవేసింది. ఈ విభాగం, ఆ విభాగమని లేదు లేకుండా సమస్త విభాగాల్లో అందరూ. కమిషనర్ ఉమాపతిని అవినీతి నిరోధక శాఖాధికారులు పట్టుకొన్నాక 26తేది ఈ శాఖాధికారులు కార్యాలయంలోని పలు రికార్డులు పరిశీలించగా అన్నింటిలోనూ లెక్కలేవన్న లొసుగులు కనపడినట్లు తెలిసింది. కాంట్రాక్టర్లకు బిల్లుల మంజూరు, లైట్ల కొనుగోళ్లు, క్లీనింగ్ తెప్పించడం, చెత్త తోలే ట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు, వీటి సరఫరా చేసే మోటార్ల రిపేర్ల వ్యవహారంలో లెక్క లేనన్ని తప్పుదుతనాలు బయటపడ్డాయి. ఇంజనీరింగ్, శానిటరీ విభాగాల్లో అవినీతి మేత ఎక్కువగా పుష్టుట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. సీటి పన్ను స్వాహా జరిగింది. మునిసిపల్ కాంట్రాక్టుల బాదుగలు స్వాహా అయ్యాయి. కొందరు ప్రజా ప్రతినిధులు

కొరవ 11వ పేజీలో

ఖాకీల ఓవర్ యాక్షన్

నెల్లూరు కలెక్టరేట్ వద్ద 27తేది ధర్నా చేస్తున్న బిసి విద్యార్థులపై పోలీసులు అకారణంగా లాఠీ ఛార్జి చేశారు. ప్రభుత్వం బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయలేదని ధర్నా చేయను కలెక్టరేట్‌కు వచ్చారు. తూర్పు వైపు వాకిలి వద్ద గేటు వేయడంతో పాటు కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వను ధర్నాకు నేతృత్వం వహించిన ఎస్ఎఫ్ఐ నేతలను పోలీసులు లోనికి వెళ్లనివ్వలేదు. గేటు దగ్గర నిలబడి గట్టిగా ఈ విషయాన్ని అడుగుతున్నారని పోలీ

కొరవ 11వ పేజీలో

రైలు! రైలూ!! నువ్వెప్పుడొస్తావ్?

నవంబరు నెలలో వచ్చిన తుపానుకు అల్లూరు రోడ్డు – బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య దెబ్బతిన్న రైల్వే బ్రిడ్జి మరమ్మత్తులు త్వరితగతిన చేయక పోవడంతో రైలు ప్రయాణీకులు నానా పాట్లు పడుతున్నారు. గడిచిన 50 రోజులుగా ఇక్కడ డౌను లైను బ్రిడ్జిని తాత్కాలికంగా ఏర్పాటు చేసి సింగిల్ లైన్ వర్కింగ్ క్రింద రైళ్లను నడుపుతున్నారు. దీనిమూలంగా కావలి – నెల్లూరుల మధ్య ప్రయాణానికి కనీసం 2 గంటల 30 నిమిషాలు పడుతుంది. చెన్నై వైపు వెళ్లే ఐదు రైళ్లను వదలిన తర్వాత గాని విజయవాడ వైపు వెళ్లే రైళ్లను వదలడం లేదు. దూర ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతం. బిట్రగుంట, అల్లూరురోడ్డు స్టేషన్లలో రైళ్లను ఆపేస్తుండడం వల్ల ప్రయాణీకులు ఈ రెండు స్టేషన్లలో కనీస సదుపాయాలు లేక అల్లాడిపోతున్నారు. బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో చిన్న పిల్లలకు పాలు కూడా దొరకవు. ఇక్కడ క్యాంటీన్‌లో ఏ తినుబండారం దొరకదు. దీంతో బయటి వ్యక్తులు పనికిమాలిన ఆహారాన్ని ఎక్కువ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకొంటున్నా రైల్వే అధికారులకు చీమ కుట్టినట్లు లేదు. పెద్ద ప్రమాదాలు జరిగిన సమయంలోనూ బ్రిడ్జిలను రోజుల్లో నిర్మించిన ఘనత రైల్వే ఇంజనీరింగ్ శాఖకు వుంది. అటువంటిది ఇక్కడ మరమ్మత్తు పనులు రైల్వేశాఖ నేతృత్వంలో ఉదయం 11 గంటల ప్రాంతంలోనూ ప్రారంభం కావడం లేదు. ఈ లెక్కన బ్రిడ్జి నిర్మాణాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారో? రైళ్లు సక్రమ నడకకు ఎప్పుడొస్తాయన్నది ఆ దేవుడికెరుక!

నరకంగా ఉన్న ప్రయాణం

సెక్స్ వర్కర్ల కేంద్రంగా చిల్డ్రన్స్ పార్కు

నెల్లూరీయులు సేద తీరేందుకు జన్మభూమి పథకంలో ఒక దాత దాతృత్వంతో రూపుదిద్దుకొన్న చిల్డ్రన్స్ పార్కు ప్రయివేటు యాజమాన్యం చేతికి మారాక తలరాత మారిపోయింది. జనం ఉల్లాసం

కొరవ 11వ పేజీలో

నెల్లూరు చిన్నదొరకన్నాజీ

నెల్లూరు నగర డిఎస్పీగా కన్నాజి రావు నియమితులు కానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈయన ప్రస్తుతం ఆత్మకూరు డిఎస్పీగా పనిచేస్తున్నారు. గతంలో డిఎస్పీగా పనిచేసిన తిమ్మప్ప రిటైర్ అయ్యాక ఈ పోస్టు కొరకు విజిలెన్స్ డిఎస్పీ నజీర్‌బాషాతో పాటు మరో ముగ్గురు తీవ్రంగా ప్రయత్నించారు. పోస్టింగ్ ఫైల్ కదపను డిజిపి ఆఫీసులో భారీ ముడుపు అడిగిన విషయం పారకులకు విదితమే. దీంతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధి, ఇక్కడ

కొరవ 11వ పేజీలో

నూతన సంవత్సర శుభాకాంక్షలు




నారా చంద్రబాబు నాయుడు

బుచ్చిరెడ్డిపాళెం మరియు ఇస్కపాళెం బిట్-1 ప్రజలకు ముఖ్యంగా మా ప్రాంతంలో అభివృద్ధికి సహకరిస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు

నూతన సంవత్సర

మరియు

సంక్రాంతి శుభాకాంక్షలు.



నిమ్మల వసుంధరమ్మ

ఎమ్పీటిసి

ఇస్కపాళెం పంచాయతీ - బిట్1

నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజల మనిషి,

ప్రజా సంక్షేమం కోసం పాటుపడే

మా నాయకుడు,

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్

శ్రీ యర్రంరెడ్డి

గోవర్ధన్‌రెడ్డి గారికి


నూతన సంవత్సర మరియు

సంక్రాంతి శుభాకాంక్షలు.



సిహెచ్.ప్రసాద్

బుచ్చిరెడ్డిపాళెం



నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిత్యం ప్రజల వద్దనే వుంటూ వారి సమస్యల కోసం అహర్నిశలు పాటుపడుతున్న మా కోవూరు ఎమ్మెల్యే ప్రజల మనస్సుల్లో నిత్యం ఆరాధ్య నాయకునిగా నిలవాలని కోరుకుంటూ...

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారికి

నూతన సంవత్సర

మరియు

సంక్రాంతి శుభాకాంక్షలు



సన్నపురెడ్డి

వేణుగోపాలరెడ్డి

బెజవాడ కామాక్షితాయి దేవస్థాన

ఉత్సవ కమిటీ అధ్యక్షులు



జిల్లా వార్తలు

అమ్మో! కరెంటు బిల్లులు

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కొందరు వుద్యోగుల నిర్వాకం వల్ల ఉదయగిరి నియోజక వర్గంలోని విద్యుత్ వినియోగదారులు బెంబేలెత్తి పోతున్నారు. దుత్తలూరు, వరికుంటపాడు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ బిల్లులలో తప్పులు ఎక్కువగా దొర్లుతున్నాయి. ప్రతి నెల క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నా బకాయిలు వున్నట్లు బిల్లులు వస్తుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలలో బిల్లు కలెక్టర్లు చేతివాటం ప్రదర్శించి దొంగ రశీదులిచ్చి లక్షలాది రూపాయలు స్వాహా చేశారు. అవన్నీ తమకు సంబంధం లేదని మళ్లీ బిల్లులు కట్టమంటుండడంతో జనం లబోదిబోమంటున్నారు. పల్లెల్లో విద్యుత్ బిల్లుల వసూళ్లకు వచ్చిన సిబ్బంది కేవలం రెండు, మూడు గంటలు మాత్రమే గ్రామాల్లో వుండి వెళ్లిపోతున్నారు. నిర్దిష్ట సమయాలు ప్రకటించక పోవడం వల్ల పొలం పనుల్లో వుండే రైతులు దీనివల్ల కరెంటు బిల్లులు కట్టలేక పోతున్నారు. వివాదంగా మారిన పాత బిల్లుల విషయం పరిష్కరించి, గ్రామాలకు వసూళ్లకు వచ్చే తేదీ, సమయం సక్రమంగా చెప్పాలని విద్యుత్ శాఖాధికార్లను ప్రజలు కోరుతున్నారు.

పర్యాటక కేంద్రంగా ఉదయగిరి దుర్గం

ఉదయగిరి కొండపై దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా

కొరవ 11వ పేజీలో

హంతకుడు దావీదు వచ్చాడు

కప్పరాళ్లతిప్ప రౌడీషీటర్లకు రాజకీయ నాయకులు అండగా నిలుస్తుండడంతో వారు పేట్రేగి పోతున్నారు. జిల్లాలో పలు హత్య కేసుల్లో నిందితుడైన సముద్రాల దావీదు తిప్పలో పబ్లిక్‌గా తిరుగుతున్నాడు. 11తేది మారణాయుధాలు, బాంబులతో స్కార్పియోలో తిరుగుతున్నా పోలీసులు అతన్ని పట్టుకోలేక పోయారు. తిప్పలో నాటుబాంబుల తయారీ జరుగుతున్నా ఇప్పటి వరకు పోలీసులు దీన్ని అడ్డుకోలేక పోయారు. జూన్ నెలలో కోవూరు పల్లి వద్ద, నవంబరు నెలలో చెన్నారాయునిపాళెంలలో జరిగిన బాంబు పేలుళ్లకు తిప్పలో తయారైన నాటు బాంబులే కారణమని తేలింది. ప్రధాన రౌడీషీటర్లలో ఎక్కువ మంది అధికార పార్టీలోనూ, అటు ప్రతిపక్ష పార్టీలోనూ వుంటున్నారు. రాజకీయ నాయకులకు వీరితో అవసరాలు వుండడంతో, పోలీసులను చూసీ చూడనట్లు పొమ్మనడంతో వీరి ఆగడాలు శృతిమించి పోయాయి. గత నాలగైదేళ్లుగా తిప్పకు సరైన ఎస్‌ఐ రాలేడు. దీంతో రౌడీషీటర్లు, దొంగలదే రాజ్యమయ్యింది. ఎస్పీ, తిప్పపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి వుంది.

మర్రిపాడు రెవెన్యూకు నిర్లక్ష్యం జబ్బు

మర్రిపాడు రెవెన్యూ కార్యాలయానికి నిర్లక్ష్యపు జబ్బు పట్టుకొంది. ప్రభుత్వ ఆదేశాల అమలులో అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల పాలిట శాపంగా మారుతోంది. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, అగ్రిమెంట్లకు చట్టబద్ధత కల్పించడం, ఓటర్ల నమోదు ప్రక్రియ, తుఫాను నష్టం అంచనా, ఇసుక మేట వేసి పంట నష్టపోయిన వారి వివరాలు సేకరించడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాధితులు బాగా నష్టపోయారు. తుఫాను

కొరవ 7వ పేజీలో

కయ్యాల టీచర్లు

ముత్తుకూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిణి పనితీరు సక్రమంగా లేకపోవడంతో రచ్చకెక్కింది. ఈ వ్యవహారమై విచారణకు జిల్లా కలెక్టర్ రవిచంద్ర ఆదేశించారు. ఈ గురుకులంలో వుద్యోగులు రెండు గ్రూపులయ్యి నిరంతరం తగాదాలతో కాలం గడుపుతున్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు సహోపాధ్యాయులు తన్నుకొంటుంటే అమాయకులైన పిల్లలు చూస్తూ విస్తుపోతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సుబ్బమ్మను ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డిపాళెం ఎల్‌టిటిసి పాఠశాలకు బదిలీ చేయించారు. సుబ్బమ్మ తన ఇబ్బందులను పైఅధికారులకు చెప్పుకోవడంతో బదిలీ రద్దు చేశారు. అయినా ప్రిన్సిపాల్ ఆమెను తిరిగి చేర్చుకోవడంలో జాప్యం చేయడంతో ప్రిన్సిపాల్, సుబ్బమ్మకు మధ్య ఘర్షణ జరిగింది. ప్రిన్సిపాల్, సుబ్బమ్మపై కేసు పెట్టింది. ఈ విషయాలన్నీ కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో డిఆర్వో చెన్నకేశవరావును ఆదేశించి ముత్తుకూరు ఎమ్మార్వో ద్వారా నివేదిక తెప్పించుకొన్నారు. ఆయన తీసుకొనే చర్యల ఆధారంగా గురుకులంలో పరిస్థితులు ఆధారపడి వుంటాయి.

బస్టాండ్‌కు రాని ఆర్టీసి బస్సులు

నాయుడుపేట ఆర్టీసి బస్టాండ్‌లోనికి ఈ మధ్య బస్సులు రాకపోకలు తగ్గిపోయాయి. దీంతో ప్రయాణీకులు నానాపాట్లు

కొరవ 11వ పేజీలో

నకిలీ వైద్యుల హవా

నాయుడుపేట దాని చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఈ మధ్య నకిలీ వైద్యులు ఎక్కువయ్యారు. సెవెన్త్ క్లాసు కూడా చదవని వారు సైతం వైద్యశాలలు నిర్వహిస్తుండడం విచిత్రమన్పిస్తుంది. వీరంతా గతంలో ఎవరో ఒక డాక్టర్ దగ్గర పనిచేసి నాలుగు మందుల పేర్లు తెలుసుకొని వుంటున్నారు.

కొరవ 7వ పేజీలో

తిప్పలో దొంగ వస్తువుల జాతర

కప్పరాళ్లతిప్పలో దొరుకుతున్న దొంగ వస్తువుల కోసం జిల్లా వ్యాప్తంగా పలువురు ఎగబడుతున్నారు. తిప్ప దొంగలు స్థానికంగా చేసే దొంగతనాలు తక్కువ. బయట రాష్ట్రాలకు వెళ్లి ఎక్కువగా దొంగతనాలు చేస్తున్నారు. వీరంతా క్రిస్టమస్‌కు తిప్పకు వచ్చి మాసం రోజులపాటు ఇక్కడుంటారు. బయట దొంగతనం చేసిన విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, కాస్త

ఎగబడుతున్న జనం

చౌకగా అమ్ముతారని ప్రతీతి. దీనికోసం బ్రోకర్లున్నారు. సెల్‌ఫోన్లలో రకరకాల మోడల్స్ కోసం పలువురు యువకులు స్కూటర్లలో తిప్పకు నిత్యం వస్తూనే వున్నారు. దొంగ వస్తువుల కొనుగోలు వల్ల రకరకాల సమస్యలొస్తాయని తెలిసినా కారు చౌక అన్న ప్రచారంతో జనం వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.

ఇదో మద్యం రచ్చ


బుచ్చిలోని మద్యపాన ప్రియులను వెంటేసుకొని బ్రాందీషాపుల వద్ద కాంగ్రెస్ నాయకులు జరిపిన నిరసన ప్రదర్శనలు చర్చనీయాంశమయ్యాయి. బుచ్చిలోని మద్యంషాపుల్లో గత పదేళ్లుగా ఎమ్మార్పీ రేట్ల కన్నా అధికంగా మద్యం విక్రయిస్తున్నా అడిగేవారే లేరు. బుచ్చిలో మద్యం సిండి

కొరవ 7వ పేజీలో

గూడూరు పట్టణానికే అలంకారం!

గోల్డన్ గూడూరు వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెల్లూరు జిల్లా చరిత్రలోనే
నూతన అధ్యాయానికి శ్రీకారం!!





- నిర్మాణ రంగంలో ఎంతో అనుభవం గడించిన క్రియేటివ్ కన్‌స్ట్రక్షన్స్ (చెన్నై) వారిచే ఇండిపెండెంట్ హౌసెస్ నిర్మించబడును.
- ఎస్.ఆర్.అసోసియేట్స్ (హైదరాబాద్) వారిచే ల్యాండ్ స్కేపింగ్ జరుపబడును.
- D.T. & C.P. లే ఔట్ (L.P.No.32/2005/N)
- బి.టి.రోడ్లు (మెయిన్ రోడ్స్)
- సెంట్రల్ లైటింగ్
- దేవాలయం
- రెండు విశాలమైన పార్కులు
- అతి పెద్ద క్రీడామైదానం
- 5 సంవత్సరాల ఉచిత మెయింటెనెన్స్
- ప్రతి ప్లాటుకు విడిగా మంచినీటి పైపులైను
- విద్యాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయింపు



క్రొత్త సంవత్సరం ప్రతి ఒక్కరు
ఆయురారోగ్యాలతో, విశ్వర్యాభివృద్ధితో
సుఖశాంతులతో విలసిల్లేలా ఆశీర్వదించమని
ఆ దేవదేవుడు శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ...
వి.నాగేశ్వరరావు

ప్లాటు ధర కేవలం 2,00,000/- మాత్రమే

CONTACT

శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్
ప్రమోటర్స్ & బిల్డర్స్
1st Floor, Hotel Abhiram, Achari St., Nellore. Ph: 5526777

98490 53994
98480 53994

గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన, వాకాడు ఇంజనీరింగ్ కాలేజీ పడమటమున, కొండా ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర మరియు ఎ.ఐ.యస్ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గరలో అతి తక్కువ ధరలో కేవలం ₹.2,00,000/- (60 1/2 అంకణములు) మాత్రమే.

వెల్కూరు వదుపుల్లు

పుట్టిన ఊరిపై ప్రేమసాగర్ రెడ్డి ప్రేమ

ఏ దేశమేగినా ఏ పీటమెక్కినా జన్మనిచ్చిన తల్లిని, పసి ప్రాయంలో తిరిగిన ఊరిని మర్చి పోకపోవడం సంస్కారవంతుల సుగుణం. నూటికో కోటికో ఒకరికి కానీ ఈ సద్గుణం అబ్బదు. అందులోను అమెరికాకు వెళ్లిన వారి విషయంలో మరీను. ఆ ఇనుప కార్ఖ, చెక్కుల, ఇక్ష మాయాబజారులో మసలే వారికి మరేదీ జ్ఞాపకం రాకపోవడం చాలా సాధారణ విషయం. కానీ నిడిగుంటపాళెంకు చెందిన డాక్టర్ ప్రేమసాగర్ రెడ్డి నూటికొక్కరిలో తానున్నానని నిరూపించుకుంటున్నారిప్పుడు.

ఎప్పుడో మువ్వయ్యేళ్ల క్రితం, 1976లో అమెరికా వెళ్లారాయన. అక్కడే స్థిరపడ్డారు. తన వృత్తి నైపుణ్యంతో కొండంత సిరి సంపాదించారు. దాదాపు ఐదు వేల మందికి హ్యూద్రోగ సంబంధిత ప్రక్రియలు నిర్వహించిన ప్రసిద్ధ డాక్టర్ ఆయన. ఆయన స్థాపించిన డిసర్ట్ వ్యాలీ మెడికల్ గ్రూప్ అనే సంస్థ ఏడాదికి 400 మిలియన్ డాలర్ల (దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు) రాబడి ఆర్జిస్తున్నది. ఇది కాక మందుల వ్యాపారం కూడా వుంది. అది మరొక 100 మిలియన డాలర్లు ఆర్జిస్తున్నది. ఇంతగా ధనరాశుల మీద సుఖాసీనుడైన వ్యక్తికి ఎక్కడో మారుమూల వుండే నిడిగుంటపాళెం వంటి పల్లె జ్ఞప్తికి రావడమే కష్టం. కానీ ప్రేమసాగర రెడ్డి గారు పుట్టిన ఊరును మర్చిపోకపోవడమే కాదు, ఆ ఊరి బాగోగులు కూడా పట్టించుకుంటున్నాడు. 11 లక్షలు పెట్టి గ్రామంలోని పాఠశాలకు అదనపు భవనం కట్టించారు. ఆరు లక్షలు వెచ్చించి హాస్టల్ భవంతి కట్టించారు. హాస్టల్ పిల్లలందరికీ తినడానికి గిన్నెలు బహూకరించారు. ఇప్పుడు తన తండ్రి ననమాల సుందరరామరెడ్డి స్మారకార్థం నిడిగుంటపాళెంలో జనవరి 31తేది ఒక మెగా ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి కాటరాక్ట్ ఆపరేషన్లు కూడా ఉచితంగా జరిపిస్తారట.

పుట్టిన ఊరి మీద మమకారంతో అమెరికా నుంచి ఓపిక చేసుకుని వచ్చి ఇన్ని సేవా కార్యక్రమాలు జరిపిస్తున్న ప్రేమసాగర్‌రెడ్డిని మనసారా అభినందిస్తున్నాము.

వార్త బాషాకు చిరు పదవి

నెల్లూరు ఆంధ్రజ్యోతి విలేకరిగా అందరికీ పరిచితుడైన, ప్రస్తుతం వార్త దినపత్రిక హైదరాబాద్ విలేకరిగా పని చేస్తున్న ఆర్ఎం బాషాకు చిరు పదవి దక్కింది. హైదరాబాద్‌లోని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికలలో మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైనాడు. బాషాకు మా అభినందనలు.

అల్లూరు పోలేరమ్మ జాతర జనవరి 3వ

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన అల్లూరు పోలేరమ్మ గ్రామోత్సవం 3తేది రాత్రి జరుగుతుంది. ఈ సందర్భంగా నదియా స్నేక్ డ్యాన్స్, విజయవాడ సర్గం ఆర్కెస్ట్రాచే మ్యూజికల్ నైట్, వైజాగ్ డ్యాన్సర్లతో స్టేజ్ డ్యాన్స్, తెనాలి బాబ్జి బ్యాండ్ పార్టీతో కలిసి పలు కార్యక్రమాలు జరుగుతాయి. పోలేరమ్మ భక్తులను ఈ ఉత్సవానికి తరలి రమ్మంటున్నాడు గ్రామ పెద్ద కాపు మేడా మనోహర్‌రెడ్డి, కార్య నిర్వాహకుడు అశోక్ కుమార్‌రెడ్డి.

వ్యవసాయాధికారి ఇంటిపై ఎసిబి దాడి

గూడూరు వ్యవసాయాధికారి ఎస్వీ శ్రీనివాసన్ ఇంటిపై 29తేది ఉదయం ఎసిబి అధికారులు దాడి చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించాడన్న సమాచారంతో ఈ దాడులు జరిగాయి. చిత్తూరులో శ్రీనివాసన్‌కు ఇరవైకు పైగా ఇంటి స్థలాలు, మూడు ఖరీదైన భవనాలున్నాయని తెలిసింది.

అసమ్మతి

మొదటి పేజీ కొరవ

చెప్పున్నాడు. ఇటీవల జరిగిన నాగార్జున సాగర్ స్వర్ణోత్సవాల సభలో ముఖ్యమంత్రి సమక్షంలోనే కొంత అసహనం ప్రదర్శించారు. దానితో ఆయన మనసెరిగిన పిజెఆర్ మెల్లగా ఆయన్ను తమ గాడ్‌ఫాదర్‌గా మార్చుకుంటున్నాడు. జైపాల్‌రెడ్డి అంటే ఢిల్లీ పెద్దలకు భయము, గౌరవం కూడా. సోనియాగాంధీ కూడా జైపాల్ పట్ల జాగ్రత్తగా మెలగుతారు. కాంగ్రెస్‌లో నివ్వళంక మేధావి వర్గానికి ప్రతినిధి ఆయన. ఆయనకు కాంగ్రెస్‌లో కంటే బయటి పార్టీలలోనే మన్నన ఎక్కువ. ఆయనకు ఏ ఇబ్బంది వచ్చినా మాజీ ప్రధానులు విపి సింగ్, చంద్రశేఖర్ ఫోన్ చేతిలోకి తీసుకుంటారు. సోనియాగాంధీకి కూడా హెచ్చరికలు చేస్తుంటారు. ప్లీనరీ వరకు మాట్లాడవద్దని దిగ్విజయ్‌సింగ్ మందలించగానే, పిజెఆర్ విమానమెక్కి ఢిల్లీ వెళ్లి, జైపాల్‌రెడ్డిని కలిసి వచ్చారు.

ఇంతకూ పిజెఆర్, మర్రి శశిధర్‌రెడ్డిలకు ఢిల్లీ నుంచి అందినవి తిట్లా, దీవెనలా అన్నది ప్రశ్న. అవి తిట్లే అయితే వీరు దొంగకు తేలు కుట్టినట్లుగా గమ్ముగుండి పోవాలి. కానీ ఢిల్లీ నుంచి తిరిగి రాగానే శశిధర్‌రెడ్డి మరొకసారి గ్రీన్‌లాండ్ గెస్ట్‌హౌస్‌లో జింజర్ గ్రూప్ సమావేశం పెట్టారు. మరొకసారి పోతిరెడ్డిపాడు అని కేకలు వేశాడు. తమ మాట వినకుండా ముందుకు వెళ్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయని వైఎస్‌ను హెచ్చరించాడు. నిజంగా ఢిల్లీ పెద్దలు తిట్లే తినిపించి వుంటే ఆయన అంత దూరం మాట్లాడతారా అన్నది అందరి అనుమానం. అవి దీవెనలు అయితే ఎందుకు ఇచ్చినట్లు?

ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటినుంచి రాజశేఖరరెడ్డి గారు ఢిల్లీ అధిష్టాన దేవతలను నిజంగా దేవతల వలెనే కొలుస్తున్నారు. ప్రతి నెలా నైవేద్యం సమర్పిస్తున్నారు. మూల విరాట్టుకే కాకుండా, చుట్టూ వుండే ఉత్సవ విగ్రహాలను, పూజారులను కూడా సంతృప్తి పరచడానికి ప్రయత్నిస్తున్నారు. డాక్టర్ కెవిపి రామచంద్రరావు ప్రతి నెల మొదటి తేది ఢిల్లీ వెళ్లి, మూడు రోజులు గడిపి రావడంలోని ఆంతర్యం అదే. రాజకీయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పట్టు తగ్గకుండా నడిపిస్తున్నాడు. మునిసిపల్ ఎన్నికలలోనే ఆయన సత్తా ఏమిటో ఢిల్లీ దేవతలకు అర్థమై పోయింది. నెలనెలా కప్పం అందిస్తూ, ఎన్నికలలో పార్టీ గెలుపుకు ఢోకా లేని వాతావరణం నిర్వహిస్తూ, ఎమ్మెల్యేలలో అలుకలు, అసంతృప్తులు లేకుండా చూసుకునే ముఖ్యమంత్రి కాళ్ల క్రిందకు సీళ్ల తేవాలని వారికి మాత్రం ఎందుకు వుంటుంది? అట్లా లేకుంటే ఈ జింజర్ గ్రూపుకు గ్రీన్ సిగ్నల్ ఎందుకు ఇస్తారు? చిక్కు ప్రశ్నలీ ఇవి. ప్లీనరీ తర్వాత కానీ వీటికి సమాధానాలు లభించవు.

ఉమాపతి

2వ పేజీ కొరవ

పద్మ అనుకుంటే ఎన్నికల తర్వాత ఇక్కడకు రాగలిగి వుండేవాడు కాదు; వచ్చినా ఒక్కరోజు పని చేయగలిగి వుండేవాడు కాదు. ఉమాపతి అవినీతి వల్ల కార్పొరేషన్ పరిపాలన అస్తవ్యస్తం అవుతున్నదని; తాను చాలా ఇబ్బందులు పడుతున్నానని కొత్త మేయర్ పురిమి శైలజ పలుమార్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారట. కొంతమంది కార్పొరేటర్లు కూడా ఆయనకు విషయం చెప్పారు. కానీ వాటన్నిటినీ విని వినట్లు వుండిపోయారాయన. తనకు ఇష్టులైన కొందరు కార్పొరేటర్లను ఉమాపతి మంచి చేసుకోవడం కూడా అందుకొక కారణం. సన్నపరెడ్డి పెంచలరెడ్డి, భానుశ్రీ వంటి వారు ఉమాపతిని అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున దోపిడీ కొనసాగించారు. దీని వల్లే ఇప్పుడు ఉమాపతి అవినీతిలో వివేకాకు భాగం వుంది అని ప్రతిపక్షాలు విమర్శకు దిగగలుగుతున్నాయి. మాజీ మంత్రి చంద్రమోహనరెడ్డి వంటి నిత్య విమర్శకులతో పాటు, ఎప్పుడూ నోరు తెరవని వైటి నాయుడు కూడా ఈ ఆరోపణలకు దిగాడు. జనంలో ఆ అనుమానాన్ని వ్యాప్తిలోకి తెచ్చారు.

చిల్లర పనులు చేయడం వివేకా సహజతత్వమే కానీ, చిల్లర డబ్బులకు ఆశపడే కక్కుర్తి ఆయనలో లేదు అని అందరికీ తెలుసు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు, అధికారుల దగ్గర మామూళ్లు తీసుకునే నీచమనస్తత్వం ఒక్క వివేకాకే కాదు, ఆనం కుటుంబంలో ఇప్పటివరకు ఎవరికీ లేదన్న నిజమూ అందరికీ తెలుసు. ఇన్నాళ్లు పదిలంగా కాపాడుకుంటూ వచ్చిన ఆ మంచి పేరును ఉమాపతి కోసం పణంగా పెట్టవలసి రావడం వివేకానంద రెడ్డి దురదృష్టం తప్ప వేరు కాదు. ఎవరి కోసం ఎందుకోసం ఇంత పెద్ద తప్పు చేశాడో తెలియదు. ఎన్నికల సమయంలో డివిజన్ల విభజన, ఓట్ల కేటాయింపు వంటి విషయాలలో తను చెప్పిన అడ్డగోలు పనుల్లా చేశాడు అన్న సానుభూతి వీధిలా వుందేమో తెలియదు.

ఉమాపతిని అరెస్ట్ చేసి వెంటనే జైలుకు పంపారు. ఇప్పుడాయన నెల్లూరు జైలులో సేద తీరుతున్నారు. బయిలీ దరఖాస్తును ఎసిబి ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. ఆయన అక్రమ ఆస్తులపై ఇంకా విచారణ పూర్తి కాలేదని ఎసిబి అధికారులు చెప్తున్నారు. ఉమాపతికి అధికారికంగా ఇద్దరు భార్యలట; అనధికారికంగా మరొక మహిళ వున్నారట. వీరు ముగ్గురి నుంచి సమాచారం సేకరించడం కోసం చిత్తూరు, కడప, విశాఖపట్నం, హైదరాబాదులలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. దాడి జరిగే సమయంలో నెల్లూరు ఇంట్లోనే వున్న ఆయన భార్య ఎసిబి అధికారులను చూడగానే, వీరువా నుంది అందినంత సొమ్ము, నగలు తీసుకుని, వెనుక ద్వారం నుంచి పారిపోయారట. ఆమె హైదరాబాదులో ఒక స్కూల్ టీచర్. అధికారులు ఆమెను రెండు రోజుల తర్వాత రప్పించి, విచారణ జరుపుతున్నారు. ఉమాపతికి వివిధ చోట్ల వున్న బ్యాంకు లాకర్లను ఇంకా తెరవలేదు. ఇప్పటివరకు ఆయన వద్ద కేవలం 50లక్షల రూపాయల విలువ చేసే ఆస్తులు మాత్రమే బయటపడ్డాయి. బెంగుళూరులో ఒక పెద్ద భవంతి నిర్మిస్తున్నట్లు సమాచారం అందడంతో, అధికారులు అక్కడకు వెళ్లి వివరాల కోసం ప్రయత్నించారు. కానీ ఏమీ దొరకలేదట. హైదరాబాద్ ఆస్తిపాస్తులపై కూడా పూర్తి వివరాలు రాలేదు. ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు చేసింది. కార్పొరేషన్ వుద్యోగులలో ఈ సంఘటన భయభ్రాంతులను సృష్టించింది. నెల్లూరు మునిసిపల్ చరిత్రలో కమిషనర్ స్థాయి అధికారి ఎసిబికి దొరికిపోవడం ఇదే ప్రథమం. ఎసిబి అధికారులు ఇంత టితో ఆగుతారా; లేక ఆఫీస్‌ను పట్టిన అవినీతి జాడ్యం మొత్తాన్ని ఒక పట్టు పడతారా అన్న సందేహం నివృత్తి కాక సిబ్బంది గడగడ పడికి పోతున్నారు. ఒకవేళ అధికారులు ఆఫీస్ తలంగాలు వెతికి చూస్తే మాత్రం, ముప్పాతిక భాగం సిబ్బంది ఇబ్బందులలో పడడం ఖాయం అని చెప్తున్నారు. అంతగా ముదిరిపోయి వుంది అవినీతి ఇక్కడ.

Happy New Year - 2006

మా 'విజయ లేబొరేటరి' 21వ సంవత్సరం మరియు 'ఒబేసిటీ క్లినిక్' 6వ వార్షికోత్సవం సందర్భంగా అందరికీ 'నూతన సంవత్సర' మరియు 'సంక్రాంతి' శుభాకాంక్షలు మరియు నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.

డాక్టర్లకు విజ్ఞప్తి: 'థైరోకేర్ - ముంబై' నుంచి మీకు భారీ తగ్గింపు బార్‌కోడెడ్ కూపన్లు వచ్చి ఉన్నవి. వాటిని మీరు ఉపయోగించుకొనవలసినదిగా ప్రార్థన. ప్రత్యేకమైన థోగనిర్ధారణ మరియు హార్మోనల్ పరీక్షల రిపోర్టులు కేవలం 48గం॥లలో ఆన్‌లైన్ ద్వారా ఇవ్వబడును.

గ్లూకోమీటర్ - Rs.1500/- మాత్రమే!

స్థూలకాయులకు శుభవార్త: 2006, జనవరి 31వరకు ఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహించబడును. వెయిట్ రిడక్షన్ ట్రీట్‌మెంట్‌పై **20-50%** డిస్కౌంట్ ఇవ్వబడును. థైరాయిడ్, గుండె మరియు లివరుకు సంబంధించిన 20 పరీక్షలు కేవలం **Rs.500/-** లకే చేయబడును.

వివరములకు సంప్రదించండి

డా॥ M.పెంచలరెడ్డి, M.D., D.C.P.,

రోగ నిర్ధారణ శాస్త్రవేత్త మరియు స్థూలకాయం వైద్య నిపుణులు

16/710-A, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు - 524 001. ఆం.ప్ర.

ఫోన్: 0861-2324405, సెల్: 98665 34908

e-mail: obesityclinic2000@yahoo.co.in

websites: www.maxpages.com/obesity, www.thyrocare.com

విజయ లేబొరేటరి ఒబేసిటీ క్లినిక్ - 2000 A.D. థైరోకేర్ - నెల్లూరు

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

KOVA

AUTO SALES CORPORATION

Shop No: 7&8, CSC Complex, Near VR College

Nellore -3. Ph: 2324572, 2332569

Prop: K.V.SAI PRASAD, B.E. (MECH.)



చిరంజీవి హరిచందన, బెంగుళూరు

జన్మదిన శుభాకాంక్షలు

నవ్వుల జల్లుల మల్లెలు కురిపిస్తూ

ఆనందాల హరివిల్లులతో మా అందరిని మురిపిస్తున్న

చిరంజీవి హరిచందన

ప్రప్రథమంగా జరుపుకునే ఈ జన్మదినాన, నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశిస్తూ,

శుభాకాంక్షలతో...

ఇట్లు

పి.బాలమురళి
శ్రీమతి హిమబిందు
బెంగుళూరు

ఇమాధవ్ - శ్రీమతి గీత
ఇవైష్ణవి, U.S.A.

పి.రాధాక్రిష్ణయ్యనాయుడు
శ్రీమతి మోహనమ్మ
పి.భాస్కర్‌నాయుడు
శ్రీమతి రేవతి
పిన్నలపాడు, చిత్తూరుజిల్లా

వి.వి.రత్నం
శ్రీమతి సుజాత
వి.వినోద్ కుమార్
నెల్లూరు

రోశయ్య వైరాగ్యం

మొదటి పేజీ తరువాయి

చేదు కాబట్టి సరిపోయింది కానీ, లేకుంటే వైఎస్ హామీల అమలు ప్రయత్నంలో ఆయన ఇల్లంతా జట్టు పోగులే పడి వుండేవి.

ఇంతగా ప్రభుత్వ భారాన్ని మోస్తున్న రోశయ్య గారు, ఇక నా వల్ల కాదు మహాప్రభో అని చేతులెత్తేశారిప్పుడు. గత వారం ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశాడట. డిఓ లెటర్ అది. ఒకే పేజీ మాత్రం వుంది. కానీ అందులో ఒక జీవితకాలం నిష్ఠూరం వ్యక్తం చేశారాయన. ప్రతి విషయానికీ మీరు ఒక మంత్రివర్గ ఉపసంఘం నియమిస్తున్నారు; నన్ను ఛేర్మన్ చేస్తున్నారు. కానీ ఒక్క మంత్రి కూడా ఈ ఉపసంఘాలను పట్టించుకోవడం లేదు. సమావేశాలకు పిలవడం, నేను గంటల తరబడి ఎదురు చూడడం, మంత్రులు రాక వాయిదా వేసుకొని వెళ్లిపోవడం అలవాటై పోయింది. ఏ మంత్రికి కూడా ఉపసంఘాల పట్ల శ్రద్ధ లేదు. వీరితో ఏగడం ఇక నా తరం కాదు. దయచేసి నన్ను వీటి నుంచి విముక్తి చేయండి. భవిష్యత్తులో మరే ఉపసంఘానికి నన్ను నియమించవద్దు; వున్న వాటిని కూడా వదిలి వేయడానికి అనుమతి ఇవ్వండి... అని పేర్కొన్నారీ జాబులో. రోశయ్య గారు పేర్కొన్న మంత్రులలో జక్కంపూడి రామ్మోహన్, కన్నా లక్ష్మినారాయణ, కొణతాల రామకృష్ణ, గీతారెడ్డి, షబ్బీర్ ఆలీ తదితరులున్నారు. అయితే ఆయన తన లేఖలో ఏ మంత్రి పేరూ వ్రాయలేదు.

ఈ జాబును ముఖ్యమంత్రి చాలా తేలికగా తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఏదో కోపంతో వ్రాసినట్లున్నారులే, నేను చూసుకుంటాను అన్నాడట అధికారులతో. అయితే రోశయ్యగారు మాత్రం తన వైరాగ్యం తూతూ మంత్రం బాపతు కాదని; మనసులోని మాట అని; తాను ఇప్పటివలె ఇక ముందు ప్రభుత్వ తలనొప్పులు తలకెత్తుకోను అని తేల్చి చెప్పున్నాడు.

దావీదు వచ్చాడు

5వ పేజీ తరువాయి

కారణంగా నష్టపోయిన పంటల వివరాలు, ఇసుకమేట వేసిన భూముల పరిహారం అంచనాకై ఎమ్మార్వో, ఎమ్డీఓ, వ్యవసాయశాఖ ప్రతినిధులతో కలిసి కమిటీ ఏర్పరచాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మండల రెవెన్యూ కార్యాలయాలకు స్పష్టమైన ఆదేశాలొచ్చాయి. మిగతా మండలాల పరిస్థితి ఎలా వున్నా మర్రిపాడులో ఆయా శాఖలను సమన్వయ పరచాల్సిన రెవెన్యూ అధికారులు చేష్టలుడిగి చూస్తుండడంతో ఏ ఒక్కరికీ పరిహారం అందించ లేక పోయారు. అప్పటికే ప్రభుత్వ సాయం కోసం కుప్పలు తెప్పలుగా అర్జీలు ఇచ్చిన బాధితులు, ఇంకా సాయం అందుతుందనే ఆశతో రోజూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వారివని అవుతుందో కాదో చెప్పేవారు లేకుండా పోయారు.

మధ్యం రచ్చ

5వ పేజీ తరువాయి

కేట్ తెలుగుదేశం నాయకుల చేతిలో వుంది. దీనికి నాయకుడు సూరా శ్రీనివాసులురెడ్డి. ఇటీవల వరకు శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ అవసరాలన్నీ తీర్చేవారు. ఈ మధ్య జరిగిన రవ్వేరు బ్యాంక్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేయడంతో నాయకులకు కోపం వచ్చింది.

వైద్యుల హవా

5వ పేజీ తరువాయి

రోగం మీద సరైన అవగాహన లేకుండానే ఏదో ఒక మందు ప్రాసిస్తున్నారు. కొందరు రోగులను భయపెట్టి నాటు వైద్యం, భూ వైద్యం కూడా చేస్తామని సృష్టముఖి సదరు రాత్రివేళ తీసుకెళ్లి పూజలు చేయిస్తూ కాగడిస్తున్నారు. బోగస్ సర్టిఫికేట్లతో వీరంతా వైద్యశాలలు నిర్వహించి అమాయక గ్రామీణులను దోచుకొంటున్నారు. వీరి సర్టిఫికేట్లపై ఉన్నతాధికారులు విచారణ చేయాలోగట్లన్నీ బయటపడతాయి.

నెల్లూరు జిల్లా ప్రజల వైద్య సేవలో డా॥హరిశ్చంద్రారెడ్డి కుటుంబం

పాత తరం నెల్లూరు దంత వైద్యులలో అత్యంత ప్రముఖుడైన డా॥హరిశ్చంద్రారెడ్డి సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. చిత్తూరు జిల్లా వాసి. 1971లోనే ఉస్మానియా యూనివర్శిటీలో బిడిఎస్ పూర్తి చేసి 1972లో నెల్లూరు శంకరాగ్రహారంలోని డా॥రామచంద్రారెడ్డి హాస్పిటల్ ప్రక్కన తమ హాస్పిటల్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా ప్రజలకు విశేష వైద్యసేవలందిస్తున్నారాయన.

ప్రజల సౌకర్యార్థం అత్యంత ఆధునిక వైద్య పరికరాలతో ఆధునీకరించారు. నెల్లూరు, చిత్తూరు,



ఒంగోలు, కడప జిల్లాలలోనే మొట్టమొదటి సారిగా అన్ని విభాగాలకు సంబంధించి నాలుగు డెంటల్ చైర్స్ అమర్చారు. తనతో పాటు దంత వైద్యంలో అత్యంత నిపుణత కల్గిన ముగ్గురు యువ డాక్టర్లతో తన క్లినిక్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ యువ డాక్టర్లలో ఇద్దరు డా॥హరిశ్చంద్రారెడ్డి కుమారులు, ఒకరు కోడలు కావడం విశేషం.

డా॥శ్రీనాథ్‌రెడ్డి ఎండిఎస్

ఎత్తుపళ్లు, వంకరపళ్లు, పళ్ల మధ్య సందులు సరిచేయు నిపుణులు

డా॥హరిశ్చంద్రా రెడ్డి పెద్ద కుమారుడు డా॥శ్రీనాథ్‌రెడ్డి ఆసియాలోనే ప్రముఖ ఆర్థోడాంటిస్ట్ డా॥సదాశివశెట్టి, ఎండిఎస్, ప్రిన్సిపాల్ బిడిసి దావణగిరి వద్ద 3సం॥రాలు ప్రత్యేక శిక్షణ పొందారు. 1997లో ఎత్తు పళ్లు సరిచేయుటకు ఒక కొత్త పరికరము సొంతంగా రూపకల్పన చేసి దానికి బాపూజి డెంటల్ అప్లయెన్స్ అని నామకరణం



చేసి అనేక ప్రశంసలు పొందారు. 1998 అక్టోబరులో మణిపాల్‌లో జరిగిన ఆల్ ఇండియా ఆర్థోడాంటిక్ కాన్ఫరెన్స్‌లో ప్రచురించిన ఫ్రీ సర్జికల్ ఆర్థోడాంటిక్స్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి పొందారు. పంటి వరసలు సరిచేయుట ద్వారా ముఖ అందాన్ని పెంచే కాస్మాటిక్ డెంటిస్ట్రీ శ్రీనాథ్‌రెడ్డి ప్రత్యేకత, నెల్లూరులో ఈ తరహా వైద్యాన్ని ప్రారంభించిందీ మొదటగా శ్రీనాథ్‌రెడ్డే కావడం విశేషం.

డా॥సుమలతారెడ్డి, ఎండి

స్కిన్, చర్మవ్యాధి నిపుణులు

డా॥ సుమలతారెడ్డి, డా॥హరిశ్చంద్రారెడ్డి గారి కోడలు, డా॥శ్రీనాథ్‌రెడ్డి గారి భార్య. నెల్లూరులో చర్మవ్యాధుల రంగంలో మొదటి మహిళా పోస్ట్‌గ్రాడ్యుయేట్(ఎండి) డాక్టరు ఆమె! ఎంబిబిఎస్‌లో మైసూరు విశ్వ




విద్యాలయం గోల్డ్‌మెడల్ లభించింది. తిరుపతిలో ఎండి చేశారు. బెంగుళూరు సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజి; నేషనల్ స్కిన్ అండ్ హెయిర్ కేర్ సెంటర్‌లో పనిచేసి, విశేష అనుభవం సంపాదించారు. లేజర్లు, కాస్మాటిక్ డెర్మటాలజీలలో శిక్షణ పొందారామె. తమ అందాన్ని ఇనుమడింప చేసుకోవాలనుకొని తపనపడే యువత కోసం ఆమె చాలా వైద్య ప్రక్రియలు అందుబాటులోకి తెస్తున్నారు. నెల్లూరు రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్డులో సుమ స్కిన్ & కాస్మాటాలజి క్లినిక్ అని అర్థవంతమైన పేరు పెట్టుకున్నారు.

డా॥శ్రీధర్‌రెడ్డి, ఎండిఎస్,

రూట్‌కెనాల్ స్పెషలిస్ట్,
ఫిక్స్‌డ్ సిరామిక్ పళ్ల స్పెషలిస్ట్

డా॥హరిశ్చంద్రారెడ్డి రెండవ కుమారుడు డా॥శ్రీధర్‌రెడ్డి. ఆ చెట్టు చివరు కొమ్మెన చేవ అంటారే అదిగో ఆ కోవకు చెందినవాడు డా॥శ్రీధర్



రెడ్డి. పంటి చికిత్సలో అతిముఖ్యమైన రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, ఫిక్స్‌డ్ సిరామిక్ పళ్లు కట్టడంలో సిద్ధహస్తుడు. చిన్ననాటి నుంచే వైద్య రంగంలో ఆసక్తి పెంచుకొని ప్రస్తుతం దంతవైద్యంలో ప్రత్యేకతను సాధించారు. విద్యార్థి దశ నుంచే ఆధునిక దంత చికిత్సలు నిర్వహించి గురువుల ప్రశంసలు పొందారు. శ్రీధర్‌రెడ్డి మద్రాసులో గ్రాడ్యుయేషన్ తర్వాత రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్‌లో 3సం॥ల ప్రత్యేక శిక్షణ తీసుకొని ఎండిఎస్ డిగ్రీ పొందారు. తమిళనాడులో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఒక పరిశోధన పత్రాన్ని శ్రీధర్ రెడ్డి సమర్పించారు. ఇది ఆ సదస్సులోనే ఉత్తమమైనదిగా ఎంపిక కావడం విశేషం. డా॥శ్రీధర్‌రెడ్డి విద్యార్థి దశలోనే 1500 పైగా రూట్ కెనాల్ చికిత్సలు విజయవంతంగా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. రూట్‌కెనాల్ గురించి శ్రీధర్‌రెడ్డి కాలేజిలో ప్రాసిన కొన్ని వ్యాసాలు దేశవ్యాప్తంగా పలు జర్నల్స్‌లో ప్రచురితమైనాయి. ప్రజల ఆరోగ్య సంరక్షణే వైద్యరంగమని నమ్మి డా॥శ్రీధర్‌రెడ్డి హెల్త్ & ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంభించి జిల్లాలోని పేద వారికి అతి తక్కువ ఖర్చుతోనే దంత వైద్యం చేస్తున్నారు శ్రీధర్‌రెడ్డి గారు.

డా॥వై.ప్రసన్నకుమారి, బిడిఎస్

డా॥హరిశ్చంద్రా రెడ్డి గారి రెండవ కోడలు, డా॥శ్రీధర్‌రెడ్డి గారి భార్య డా॥వై.ప్రసన్నకుమారి. ఈమె ఇపుడు హరిశ్చంద్రారెడ్డి గారి హాస్పిటల్‌లో లేడీస్, జనరల్ విభాగానికి సంబంధించిన వైద్య నిపుణులుగా వున్నారు.



డా॥హరిశ్చంద్రా రెడ్డి గారి కుటుంబం నెల్లూరు జిల్లా వైద్య రంగంలో అసమాన ప్రతిభను కనపరుస్తూ జిల్లా ప్రజల మన్ననలు అందుకొంటున్నారు.

డా॥హరిశ్చంద్రారెడ్డి
దంత వైద్యశాల
బృందావనం, నెల్లూరు -1
ఫోన్స్: 0861- 2328060 (C),
2324723(R)



విజయ డెయిరి పాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు, ఏజంట్లకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

దశాబ్దాలుగా నాణ్యతకు మారు పేరు విజయ

విజయ పాలు, పాల పదార్థములు వాడండి -
ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని మీ సొంతం చేసుకోండి.

ఫుల్ క్రీమ్ పాలు, టోన్డ్ పాలు, నెయ్యి, దూద్‌పేడా, మజ్జిగ, ఫ్లేవర్డ్ మిల్క్



నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి పాలక మండలి

డెయిరి: వెంకటేశ్వరపురం, నెల్లూరు. ఫోన్: (మార్కెటింగ్ సెక్షన్) 08622-258328 :: ఆఫీసు: సుబేదారుపేట, నెల్లూరు. ఫోన్: 0861-23285



కాంట్రాక్టర్ పులగం శ్రీనివాసులు మనుమడు కాకర్‌ప్రీత్, లక్ష్మీమాధురిల వివాహం డిసెంబర్ 15తేదీ విశాఖపట్నం గ్రీన్‌మార్క్ హోటల్‌లో ఘనంగా జరిగింది.



బెంగళూరులోని మాండ్యంలో జరిగిన జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి నెల్లూరు లేపాక్షి కాలనీకి చెందిన వికాస్ హర్షను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర రావూరు బ్రహ్మశ్రీ రామనారాయణశర్మ

ఆగమ శాస్త్ర ప్రకారమే ఆలయ నిర్మాణాలు

పి.రాజశేఖరరెడ్డి *కడప*

* *ఇల్లు దక్షిణ, పూర్వ భాగం ఏలో ఆకారంలోనూ; పశ్చిమ, ఉత్తరాలు పుత్తంగానూ స్థలం వుంది. ఇంటి ఫలితం చెప్పండి?*

వాయువ్యం ఆపై ఉత్తరం విచక్షణా రహితంగా పెరిగిన స్థలమిది, కాపురానికి పనికిరాదు. త్యజించడం మంచిది.

ఎం.లతాశ్రీకర్ రెడ్డి *కడప*

* *మా శ్రీవారి ఆరోగ్యం బాగవుతుందా? మేమేం చేయాలి?*

మీ ప్లాను ప్రకారం వాయువ్యం సెప్టిక్ ట్యాంకు తొలగించండి. ఇంటికి లక్ష్మీ యంత్రాన్ని అమర్చుకోండి. శ్రీవారు కోలుకుంటారు.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 5532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

కె.రమణయ్య *చేజర్ల*

* *తూర్పు హద్దు చేసి ఇల్లు కట్టాము. మెట్లు కూడా ఉత్తరంలో వున్నాయి. ఫలితాలెట్లా వుంటాయి?*

ఇంట్లో మగపిల్లలు అప్రయోజకులవుతారు. ఆస్తులుండీ డబ్బు కోసం అవస్థ పడాల్సి వస్తుంది. ఆరోగ్యాలు క్షీణిస్తాయి.

సిహెచ్ శ్యామలారెడ్డి హైదరాబాద్

* *ఆలయం ప్లాను పంపిస్తున్నాను. మొదట్లో బాగా జరిగింది. ఇప్పుడే ఇట్లా అయింది.*

'శక్తి' ఆలయాలు 'ఆగమశాస్త్రం' ప్రకారం కట్టకపోతే ఇలాగే జరుగుతుంది. చెరువుకు ఉత్తరాన అసలు 'గుడి' కట్టరాదు. జీవితాలు తిరగబడతాయి. యజమానికి ఆయుష్షు క్షీణిస్తుంది.

యు.ఓబులేసు *అనంతపురం*

* *ఇల్లు కొనుగోలు చేశాము. వాటర్ ట్యాంకు నైరుతిలో వుంది. అనివార్యంగా మార్చి తీరాలి.*

అలా అనుకున్నపుడు నైరుతి గది పైన నిర్మించండి. లేదా గది ప్రక్కన పశ్చిమం, దక్షిణం సగ భాగంలో నిర్మించండి.

శుభాకాంక్షలు



మా అభివృద్ధికి కారకులు, మండల కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, మాన్యులు, పూజ్యులు, మండలాధ్యక్షులు

శ్రీ ఏటూరి శివరామకృష్ణారెడ్డి గారికి

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ,

వారు భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటూ...





ప్రియతమ శిష్యుడు

చెర్లో సతీష్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకులు, రేబాల

మోతీవి సంపీశ్వర శుభాకాంక్షలు ✆ 08622-273181, సెల్: 98485 35308



ధనలక్ష్మి జ్యూయలరి

22 CTS. & 916 KDM బంగారు, పెండ్లి సగల వ్యాపారం, కుదువ వ్యాపారం

* పెండ్లి వగలు అద్దెకు ఇవ్వబడును ప్రొ: యిమ్మిగూరు సుబ్బారావు

(శ్రీరామ క్లాత్ మార్కెట్ ఎదురుగా) చెన్నూరు రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...



శ్రీ వివేకానంద హైస్కూల్

(E.M&T.M) (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)

గాంధీనగర్ - బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.

L.K.G. నుండి Xth Class వరకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును.

మండల, పట్టణ ప్రజలకు, మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మోతీవి సంపీశ్వర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

అభివందనలతో... కరస్పాండెంట్

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

గత 31 సంవత్సరాలుగా నమ్మకమైన మందులు అందించుటలో మీ ఆదరాభిమానాలు చూరగొన్న

రవి మెడికల్స్ మరియు **రవి కమ్యూనికేషన్స్** వారి

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

BSNL excel Idea HUTCH Airtel RIM PREPAID TATA indicom

సిమ్ కార్డ్స్ & రీచార్జ్ కార్డ్స్ లభించును

రవి మెడికల్స్

మెయిన్ రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ఫోన్ : 08622 - 273418

రవి కమ్యూనికేషన్స్

లక్ష్మీ స్వీట్స్ మిద్దె పైన, మెయిన్ రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



ఈ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు ప్రజల జీవితాలలో వెలుగు నింపాలని, ప్రతి యింటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజలకు **నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు** తెలుపుతూ...



సదా మీ సేవలో...

శ్రీ ఏటూరి శివరామకృష్ణారెడ్డి

మండలాధ్యక్షులు, బుచ్చిరెడ్డిపాళెం




నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజల మనిషి, ప్రజా సమస్యలను తీర్చడంలో అలుపెరగని పోరాటయోధుడు, నిత్యం ప్రజల మధ్య తిరిగే మా ప్రియతమ నాయకుడు **శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి** గారికి

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ

కామాక్షితాయి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా వుండాలని కోరుకుంటూ...



గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు
ఉపసర్పంచ్ - జేన్నవాడ

పోలేపెద్ది రమేష్
జేన్నవాడ దేవస్థానం

ఎస్.పెంచలయ్య
ఎస్.రమణయ్య
ఎస్.ప్రసాద్

ఎం.సుధాకర్
పి.రామచంద్రయ్య
కె.సుబ్రహ్మణ్యం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజల మనిషి,

రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ

శ్రీ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గారికి

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

శ్రీ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి
మాజీ శాసనసభ్యులు, కోవూరు

సూరా శ్రీనివాసులురెడ్డి
తెలుగుదేశం పార్టీ నాయకులు, పంచేడు

పిడుగు మధు
తెలుగుదేశం పార్టీ నాయకులు, మినగల్లు

సినిమా



'రాజబాబు'లో శ్రీదేవిక రాజశేఖర్

అల్లుడా? మజాకా??

మామ మహారాజైతే అల్లుడికి మర్యాదలు బ్రహ్మాండంగా సాగుతాయి. యంగ్ హీరో ధనుష్, సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యను పెళ్లి చేసుకొని ఆ ఇంటికి అల్లుడయ్యాక అతనికి ఎక్కడ లేని క్రేజ్ వచ్చేసింది. సినిమాలు కూడా బాగానే పెరిగాయి. అత్తగారింట్లోనే గాక బైట కూడా పల్లకీలు ఎక్కుతున్న ధనుష్ పెళ్లయ్యాక వచ్చిన తొలి పండుగకు ఘనంగానే మర్యాదలు అందుకొన్నాడట. రజనీకాంత్ చెన్నైలో తానుంటున్న పోయెస్ గార్డెన్‌లోనే అతనికి ఒక పెద్ద బంగళా కొనిపెట్టాడు. పెద్ద మొత్తంలో దబ్బిచ్చి దాన్ని ఏదైనా ఫైవ్‌స్టార్ హోటల్‌లో పెట్టుబడి పెట్టమని సలహా కూడా ఇచ్చాడట. మామ సలహాలను ధనుష్ తుచ తప్పకుండా పాటిస్తున్నట్లు చెన్నై కోడై కూస్తుంది.

ఇప్పటి హీరోయిన్లు తెలివిగల వాళ్లు

ఇప్పటి హీరోయిన్లు తెలివిగల వారంటుంది అప్పటి గ్లామర్ హీరోయిన్ జీనత్ అమన్. కురచ దుస్తుల్లో 90వ దశకంలో జనాల్ని ఉర్రూతలూపిన జీనత్ ఇప్పుడు మాత్రం అచ్చమైన గృహిణిలా ఇంట్లో రెస్ట్ తీసుకుంటోంది. ఇప్పటి హీరోయిన్ల గూర్చి వ్యాఖ్యానించమన్నప్పుడు – ఈ తరం హీరోయిన్లు తెలివిగలవాళ్లు. ఇప్పటి వారి పారితోషికాలు చూస్తోంటే అప్పటి తమ సంపాదన లెక్కలోకే రాదంటుంది. తాను ఏ సినిమా చేసినా శ్రద్ధాసక్తులతో ఆత్మవిశ్వాసంతో చేశానంది. కుటుంబం గూర్చి చెబుతూ పెద్దబ్బాయి లండన్‌లోని యూనివర్శిటీ ఆఫ్ ఆర్ట్స్‌లో చిత్ర నిర్మాణం మీద కోర్సు చేస్తున్నాడని, చిన్నబ్బాయి ఇంటర్ చదువుతున్నాడని చెప్పింది.

మేనేజర్ సినిమాలో ఐశ్వర్యకు ఛాన్స్ లేదు

ఐశ్వర్యరాయ్ బిజినెస్ మేనేజర్ హరిసింగ్ నిర్మాతగా మారి నక్షత్ర పేరిట సినిమా తీస్తున్నాడు. ఈ చిత్రంలో హీరోయిన్ ఐశ్వర్యరాయ్ కాదు, సుస్మితాసేన్. ఈ సంగతి వినగానే బాలీవుడ్ జనాలంతా ఆశ్చర్యపడ్డారు. ఒక బార్ డ్యాన్సర్ జీవితం ఆధారంగా రూపొందే ఈ చిత్రానికి లాస్ ఏంజిల్స్‌కు చెందిన భారతీయ దర్శకుడు సాజిద్ వారియర్ దర్శకత్వం వహించబోతున్నాడు. సుస్మితాసేన్‌ను తీసుకోవాలనేది సాజిద్ నిర్ణయం. ఆ పాత్రకి ఆమె ఐతేనే న్యాయం చేయగలదని అతను నమ్మాడట. ఈ విషయమై వివరిస్తూ ఐశ్వర్యరాయ్ మంచి ప్రొఫెషనల్. ఆమె నన్నర్థం చేసుకుంటుంది. ఇప్పటికే ఆమెకు నేను మరో

తొరవ 11వ పేజీలో

ఏడేళ్లకే ఏడడుగులు

తెలుగులో పలు చిత్రాల్లో నటించిన మీరా జాస్మిన్ జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా అవార్డు కూడా అందుకుంది. కెరీర్ ఉజ్వలంగా వున్న ఆమెకు ఇంటాబయట సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇంట్లో వారితో ఆస్తి తగాదాలు, తొలిసారిగా సినిమా ఛాన్స్ ఇచ్చిన లోహిదాస్‌తో చనువుగా వుంటోందని గుసగుసలు వినిపించాయి. ఆ తర్వాత మరో నటుడు పృథ్వీరాజ్‌తో ఆమెకు స్నేహం కుదిరిందని పెళ్లి కూడా చేసుకోబోతున్నారన్న వార్తలు వస్తున్నాయి. దీంతో మీరాకు కోపమొచ్చింది. నా గూర్చి ప్రచారంలో వున్న విషయాలన్నీ వదంతులే. నా సంబంధాన్ని గూర్చి అందరూ వక్రీకరించి మాట్లాడుతున్నారు. నేను మరో ఏడేళ్ల వరకు పెళ్లి జోలికే వెళ్లదలుచుకోలేదు. అయినా నా పెళ్లి దేశ సమస్య ఏమీ కాదు. దానికి అంత ప్రాధాన్యం కూడా ఇవ్వదలుచుకోవడం లేదని చెప్పింది.

ఆంత్రీకు అదిరింది

రామ్‌గోపాల్ వర్మ ఆస్థాన హీరోయిన్‌గా పేరు తెచ్చుకొన్న ఆంత్రమాళి, దర్శకురాలిగా చేసిన తొలి ప్రయత్నం బెడిసికొట్టింది. ఉన్నట్టుండి అమ్మాయిగా మారిన ఒక అబ్బాయి కథను ఇతివృత్తంగా తీసుకొని ఆంత్ర దర్శకత్వం వహించిన 'మిస్టర్ యా మిస్' చిత్రం అభినందనలు అందుకోక పోగా దారుణమైన విమర్శలు ఎదుర్కొంది. నటిగానే కాకుండా దర్శకురాలిగా కూడా ఫ్లాప్ అయిన ఆంత్ర ఈ విషయమై నోరు మెదపడం లేదు. గట్టిగా అడిగితే 'నో కామెంట్' అంటోంది.

పాపం సెలీనా!

తెలుగులోనూ ఒక చిత్రంలో నటించిన సెలీనా జైట్లీ, జవానీ దీవానీ చిత్రంలో తనతో కలిసి నటించిన ఇమ్రాన్ హష్మీతో ఎఫైర్ నడుపుతుందన్న ప్రచారం ఇటీవల సాగుతోంది. ఇది చల్లారక ముందే హష్మీ పెళ్లి వార్త బయటకు వచ్చింది. తన గర్ల్ ఫ్రెండ్ పర్వీన్ సహానీని పెళ్లి చేసుకోబోతున్నట్లు హష్మీ ప్రకటించాడు. మూడేళ్ల నుంచీ ఆ ఇద్దరూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారు. పర్వీన్‌ని నిజంగా నేను ప్రేవి

తొరవ 11వ పేజీల

నా మొగుడు మంచోడు

మంచి చిత్రంతో ప్రేమ దిగుదింది హీరో మహేష్‌బాబు అర్ధాంగి అయిన బాలీవుడ్ నటి నమ్రత శిరోద్కర్ కాపురం మందంటి కాపురం మాదిరిగా వుంది. ఈ విషయమై నమ్రత మాట్లాడుతూ సూపర్ స్టార్ మహేష్‌బాబు భార్యగా పది మందికి తెలియడం చాలా గొప్ప అనుభూతిని ఇస్తోంది. ఆయన అర్ధాంగిగా పిలువబడటం థ్రిల్లింగ్‌గా వుంది. నన్ను మా వారింట్లో బాగా చూసుకుంటున్నారు. ఆయన సిస్టర్స్ నా సిస్టర్స్ మాదిరి కలిసిపోయారు. మహేష్, నేను ఒకరినొకరం బాగా అర్థం చేసుకొన్నాం. ఆయన నా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా ప్రవర్తించడు, నేనూ అంతే. పెళ్లంటేనే ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ఒకరికోసం మరొకరు జీవించడం. ఇటీవలే ఒక ఇల్లు కొన్నాను. ఆ ఇంటికి ఇంటీరియర్ డెకరేషన్ పూర్తవుతోంది. మంచి కుటుంబం, ప్రేమించే భర్తను ఇచ్చినందుకు భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకొంటున్నానంది.

జాన్ నావాడే

బెంగాలీ భామ బిపాసబసు, ఆమె ప్రియుడు జాన్ అబ్రహాం కలిసి ఏళ్ళ తర్వాత ఏ చిత్రంలోనూ కలిసిందిలేదు. ఈ విషయమై ఇటీవల హైదరాబాద్ వచ్చిన బిపాసను ప్రశ్నిస్తే అర్థరం వచ్చి ఇంటగా కలిసిందాలని మాకు వుంది. అయితే మమ్మల్ని చక్కగా చూసిందే దర్శకుడు కావాలంది. జాన్ అబ్రహాం పక్క వస్తున్న వదంతుల విషయమై ఆమెలో ఎటువంటి దీకు

మహేష్‌పై సమ్రత

దింతా లేపు. ఇషాడియోల్, జాన్ గూర్చి పుకార్లు వస్తున్న సంగతి నాకు తెలుసు. ఇషాకు ముందు లారా, తార, ఉదిత పేర్లు వినిపించాయి. నేనెలాగైతే మగవాళ్లను ఆకర్షిస్తున్నానో అలాగే జాన్ కూడా ఆడవాళ్లను ఆకట్టుకుంటున్నాడు. నిజానికి ఆడవాళ్ల దృష్టి అతని మీద లేనట్లయితే అతనిలో ఏదో లోపముందని అనుకునే దాన్ని. ఇలాంటి వదంతులను లెక్కచేయను. జాన్ ఎప్పటికీ నావాడేనని ధీమా వ్యక్తం చేసింది బిపాస.

CAR ZONE
మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303


కొత్తగా డైనింగ్ హాల్ నిర్మించబడినది. పాత రేట్లకే మా సేవలు అందుబాటులో వుంటాయి.
శ్రీ సత్యనారాయణ స్వామి వారి (S.S.) కళ్యాణ మండపం
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ఫోన్: 273358
బుచ్చిరెడ్డిపాళెం పట్టణ ప్రజలకు మరియు మండల ప్రజానీకానికి
మూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
ప్రా: తంబిళి రాధాకృష్ణయ్య
సెల్: 9440269453



శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు
శాసనసభ్యులు, కోవూరు

నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రజల మనిషి, ప్రజా సమస్యల పట్ల
ముందుండే మా నాయకుడు
శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారికి
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు తెలుపుతూ...

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



శ్రీ గేదురుమల్లి జనార్ధనరెడ్డి
ఎమ్మెల్యే, విశాఖపట్నం



శ్రీమతి గేదురుమల్లి రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామంత్రి



మా ఖాతాదారులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో
కలకాలం వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షిస్తూ...



S.S. డీలక్స్ ప్రీకాస్ట్ ప్రాసెస్
బైపాసురోడ్డు, గూడూరు, చిల్లకూరు - 524 412
ఫోన్స్: 08624 202025

కె.మధు
మేనేజింగ్ పార్టనర్

వారఫలాలు

తేది 31-12-2005 నుంచి 6-1-2006 వరకు మీనంలో రాహువు; మేషంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతువు; తులలో గురువు; ధనుస్సులో రవి, బుధులు; మకరంలో షష్ఠ శుక్రుడు; ధనుర్మకర, కుంభ, మీన రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం



(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆదాయం బాగుంటుంది. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాల వారికి అభివృద్ధి అవకాశాలు బాగుంటాయి. ఇంటర్వ్యూల దాకా ఉద్యోగ ప్రయత్నాలు జరుగుతాయి. క్రయవిక్రయాలలో సంయమనం పాటించి పని పూర్తి చేయాలి. కేసులు, తగాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. కాని అధికారుల అనుకూలత బాగుంటుంది. ఇబ్బందిపడిన సమస్యలు సర్దుబాటవుతాయి. రుణ పరిష్కారాలు జరుగుతాయి. షేర్లు, పెట్టుబడుల మీద లాభాలుంటాయి. అనవసర విషయాలలో ఉత్సాహం చూపవద్దు.

వృషభం



(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

ఆదాయ, వ్యయాలు సమానంగా వుంటాయి. ప్రయాణ ఖర్చులు, మొగమాటం ఖర్చులు ఎక్కువగా వుంటాయి. పెండింగ్ పనులు ముందుకు సాగుతాయి. వృత్తి, వ్యాపారాభివృద్ధి ప్రయత్నాలు పెద్దగా జరగక పోవచ్చు. బంధువర్గంలో మిత్రులతో అభిప్రాయ భేదాలుంటాయి. పెట్టుబడులు, షేర్లు మీద లాభాలు స్వల్పం. వివాహ ప్రయత్నాలు సుముఖంగా వుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత తక్కువ. సన్నిహితుల వల్ల చిన్న చిన్న సమస్యలుం టాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

మిథునం



(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆదాయం బాగుంటుంది. వృత్తి, వ్యాపారాభివృద్ధి వుంటుంది. అనుకోని ఎక్కువ ఖర్చులు కూడా తప్పవు. కొత్త ప్రణాళికలు సఫలం కాకపోవచ్చు. అధికారుల సహకారం బాగుంటుంది. కాని ఉద్యోగ నిర్వహణలో పొరపాట్లు, పని భారం ఎక్కువగా వుంటుంది. మాట హామీలు ఇవ్వొద్దు. పెట్టుబడి, షేర్ల రంగాలలో సామాన్య ఆదాయం, పనులు ఆటంకాలతో జరగడం వల్ల విసుగు వుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. కొత్త పరిచయాలు, దైవ కార్యాలలో పాల్గొనడం వుంటుంది. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది.

కర్కాటకం



(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వృత్తి, వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. అయితే వ్యాపారంలో కొన్ని అవకాశాలు చేజారిపోతాయి. భూములు, స్థలాలు, రుణాల వల్ల పేచీలు పరిష్కారానికి రాగలవు. ప్రతి పని ఒత్తిడి పెట్టిగానీ జరగదు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థికస్థితి తృప్తిగా వుంటుంది. ఉద్యోగులకు పని బాధ్యతలు ఎక్కువగా వుంటాయి. అధికారుల సహాయం తగినంత వుండదు. బంధువులతో కొద్దిపాటి మనస్పర్థలుంటాయి. పిల్లల విద్యావృద్ధి, ఉద్యోగ అవకాశాలు బాగుంటాయి. దూర ప్రయాణాలు నిర్ణయమవుతాయి. ఆరోగ్యం కాపాడుకోవాలి.

సింహం



(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలో ఆదాయం బాగుంటుంది. సొంత పనులు ఆలస్యంగా జరుగుతాయి. శ్వాసకోశ రుగ్మతలు, బంధువులకు అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగ పరంగా సమర్థత, అధికారుల ఆదరణ వుంటుంది. కుటుంబ సభ్యులతో కొద్దిపాటి విభేదాలుంటాయి. వృత్తి, వ్యాపారాలలో అవకాశాలు, కొత్త కాంట్రాక్టర్లు, షేర్లపై లాభాలుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలు నెరవేరే అవకాశం వున్నది. పెళ్లి ప్రయత్నాల అనుకూలత వుంటుంది. విద్యార్థులకు మంచి ప్రగతి, కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది.

కన్య



(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో రాబడి పెంచుకొనే దానికి మీ ప్రయత్నాలు మంచి ఫలితాన్నిస్తాయి. కొత్త ఉద్యోగావకాశాలు అందుకొనే అవకాశం వున్నది. పెండింగ్‌లో పడిన పనులు ముందుకు సాగుతాయి. అయితే పనులను గూర్చిన ఒత్తిడి వుంటుంది. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో జాగ్రత్తగా వుండండి. అల్పుల వల్ల తగాదాలుంటాయి. ఉద్యోగ నిర్వహణలో అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. చిన్న చిన్న గాయాలు తగులుతాయి. వాహన రిపేర్లు, వస్తు నష్టం కల్గుతుంది. పెళ్లి ప్రయత్నాలు సుముఖంగా వుంటాయి.

పంచాంగం

1తేది ఆంగ్ల నూతన సంవత్సరాది, శూన్యమాస ప్రారంభం, ముహూర్తాలు లేవు.

డిసెంబరు తిథులు

పుష్య శుద్ధ

31శని అమావాస్య ఉ.9.26గం.ల వరకు

జనవరి తిథులు

పుష్య శుద్ధ

1 ఆది పాడ్యమి ఉ.7.40గం.ల వరకు
2 సోమ తదియ రా.3.24గం.ల వరకు
3 మంగళ చతుర్థి రా.1.00గం.ల వరకు
4 బుధ పంచమి రా.10.32గం.ల వరకు
5 గురు షష్ఠి రా.8.22గం.లవరకు
6 శుక్ర సప్తమి రా.6.30గం.ల వరకు

స్థయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల



(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

ఆదాయం సంతృప్తి కరంగా వుంటుంది. పెట్టుబడులలో మంచి అవకాశాలు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి, కార్య నిర్వహణ, వాణిజ్య రంగాలలో మంచి సమర్థత వుంటుంది. సాంకేతిక ఉద్యోగులకు అవకాశాలు బాగుంటాయి. బుధమిత్రుల సహకారం, అధికారుల మ్ల మేలు పొందుతారు. నిలబడి పోయిన పనులు త్వరగా సాగుతాయి. విద్యా రంగులో ప్రగతి, పెళ్లి ప్రయత్నాలు నిర్ణయవుతాయి. దూర ప్రయాణాలు నిర్ణయవుతాయి. భూములు, స్థలాల విషయాలలో అనుకూలత బాగుంటుంది. రావలసిన బాకీలు వసూలయ్యే అవకాశం వున్నది. నూతన వస్తువులు కొంటారు.

వృశ్చికం



(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఖర్చులు పెరిగి అదుపు చేసే అవకాశం తక్కువగా వుంటుంది. అవసరాలకు డబ్బు చేతికంది పనులు జరిగిపోతాయి. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అవకాశాలు అందినట్లే అంది తప్పిపోతాయి. ఉద్యోగులకు పని ఒత్తిడి పెరుగుతుంది. అధికార వర్గాల వల్ల ఇబ్బందులు పడకుండా జాగ్రత్త పడాలి. సొంత పనులు జరగక ఆటంకాలుంటాయి. అనారోగ్య వార్తలు బంధువర్గం నుంచి వింటారు. పెట్టు బడుల విషయంలో కోర్టు వ్యవహారాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. విద్యా ప్రగతి సరిగా వుండదు. ఉద్యోగావకాశాలు వుండక పోవచ్చు. శరీరానికి గాయాలు తగులుతాయి.

ధనుస్సు



(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వ్యాపార రంగాలలో అవకాశాలు, రాబడి బాగుంటుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. వస్తు నష్టం, వస్తు దొంగతనం జరుగుతుంది. ఉద్యోగులకు పనిభారం ఎక్కువైనా మంచి సమర్థత చూపుతారు. అధికారుల సహకారం బాగుంటుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత, షేర్లు పెట్టుబడులలో లాభాలుంటాయి. పెండింగ్ పనులు మళ్లీ ప్రారంభమవుతాయి. విద్యార్థులకు మంచి ప్రగతి, శుభకార్య నిర్ణయాలుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబంలో ఆర్థిక విషయాలపై కొద్దిపాటి విభేదాలు ఏర్పడే అవకాశ మున్నది.

మకరం



(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఆదాయం సుమారుగా వుంటుంది. రాబడి పెంచుకొనేందుకు చేసే ప్రయత్నాలు సరిగా ఫలించవు. బంధు వర్గంతో విభేదాలుంటాయి. రుణ సమస్యలుంటాయి. కోర్టు కేసులు వాయిదా పడితే మంచిది. షేర్లు, పెట్టుబడులలో స్వల్ప ఆదాయముంటుంది. ఉద్యోగ ప్రయత్నాలలో సాంకేతిక రంగాల వారికి అవకాశాలు బాగుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. పనులు నిదానంగా సాగుతాయి. ఆరోగ్య లోపంతో బాధపడతారు. శుభకార్య ప్రయత్నాలు అనుకూలంగా వుంటాయి. ఉద్యోగ వర్గాలలో అధికార పరమైన ఒత్తిడి వుంటుంది.

కుంభం



(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

వ్యవసాయ రంగంలో, పెట్టుబడుల లావాదేవీలలో ఆశించిన ఆదాయముండదు. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు స్వల్ప లాభాలుంటాయి. పనులకు ఆటంకాలు కలిగి విసుగు కల్గిస్తాయి. సాంకేతిక వర్గాల వారికి ఉద్యోగావకాశాలుంటాయి. శుభకార్యాల ప్రయత్నాలు అనుకూలించవు. రావలసిన బాకీలు వసూలు కొద్దిగా వుంటుంది. అధికారుల అనుకూలత బాగుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. చిన్న చిన్న పొరపాట్లు చేసి తప్పించుకొనే ప్రయత్నాలు చేస్తారు. వారం చివర ఉపయోగపడే విషయం తెలుస్తుంది.

మీనం



(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

పనులు సరిగా జరగలేదని ఆందోళన చెందుతుంటారు. ఆదాయం తృప్తికరంగా వుంటుంది. ఉద్యోగులకు పని భారం, అదనపు ఖర్చులుంటాయి. అధికారుల ప్రసన్నత బాగుంటుంది. ఉద్యోగార్థుల ప్రయత్నాలు, వ్యాపారాభివృద్ధి ప్రయత్నాలు బాగుంటాయి. ఇతరులకు అన్ని విధాల సహాయ పడతారు. ఆర్థిక లావాదేవీలలో లాభాలొస్తాయి. శుభకార్య ప్రయత్నాలకు మంచి సమయం. ఆర్థిక పరమైన శుభవార్తలు వింటారు. బంధు మిత్రులతో విభేదాలు సర్దుబాటవుతాయి. ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. బంధువులొకరికి ఆరోగ్యం లోపిస్తుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

గాలేదు. ఈ విధంగా చేయడం విద్యాశాఖాధికారులకు తగదు.

గుంపర్లపాడు *బి.వి.రావు*

కుక్కల బెడద నివారించండి

నెల్లూరు బాలాజీనగర్‌లో వీధి కుక్కల బెడద జాస్తిగా వుంది. రెండేళ్లుగా వీటిని పట్టక పోవడంతో వీటి సంఖ్య పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దారిన పొయ్యేవారిని ఈ కుక్కలు పట్టుకొని పీకుతున్నాయి. పెద్దాస్పత్రిలో కుక్క కాటు వ్యాక్సిన్ అందుబాటులో లేదు. దీనివల్ల కుక్క కరిస్తే సామాన్యుల పరిస్థితి దుర్భరంగా తయారవుతుంది. ఈ ప్రాంతంలో కోతులు, పందులు కూడా స్వైర విహారం చేస్తున్నాయి. వీటిని పట్టించేందుకు కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోమనవి.

నెల్లూరు *వి.రవికుమార్*

నెల్లూరు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు!

నెల్లూరు జిల్లా నుంచి శాసనసభ్యులుగా ఈ మధ్య కాంట్రాక్టర్లు ఎన్నికవుతున్నారు. వీరికి ప్రతి వ్యవహారం కాంట్రాక్ట్‌లాదిరి పరిష్కరించడం అలవాటు. కాంట్రాక్టుల్లో సంపాదించింది ప్రజాధనమే. ఇప్పుడేమో ప్రజా సేవకులుగా ప్రవర్తిస్తున్నారు. ఎన్నికలలో ధన ప్రమేయం పెరిగిపోయినప్పటి నుంచి బడా కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులై పోతున్నారు. వీరు కాంట్రాక్ట్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం వల్లే వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత దెబ్బతింటుంది.

నెల్లూరు *టీవి నారాయణ*

50 ఏళ్ల క్రితం


3వ పేజీ కొరవ

6.1.50తేది విచ్చేసి వెంకటగిరి తాలూకాలో గోవిందరెడ్డి కలవరిస్తుండిన కోట వాకిళ్ల కాల్వకు శంకుస్థాపన జేస్తారని; వెంకటగిరి వుద్యమానికి పట్టుగొమ్మగా వుండిన స్వర్గీయ కాసరం చెంచురెడ్డి గారి స్మారకమగు మోహరులో ఆస్పత్రి భవన ప్రారంభోత్సవం జరుపుతారనీ స్వాతంత్ర్యోద్యమంలో గాని, జమీన్ రైతోద్యమంలో గానికనివిని యెరుగరానంత అనన్య సేవ జేసినకళ్యాణరావు సోదరుల పవిత్ర త్యాగానికి అంకితమైన వెంకటగిరి టౌన్‌లో కోటికి పడగెత్తిన రాజాగారి ఆధ్వర్యాన విద్యుద్దీపాలకు ఉపక్రమణోత్సవం జరుపుతారనీ –

7.1.56 మేనకూరు ప్రాంతం దర్శించి రైతులు ఆకాంక్షించే స్వర్ణముఖి మరొక ఆనకట్ట నిర్మాణ విషయాన్ని పరిశీలిస్తారనీ తెలుస్తున్నది. ఈ కృషికి వెంకటస్వామిరెడ్డిని అభినందిస్తున్నాము.

– విమర్శకుడు

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీ ఎం.సుబ్రహ్మణ్యం రాజు
ఒ.ఓ. శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం

తే31.12.2005ది శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, దర్గామిట్ట, నెల్లూరు సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిగా పదవీ విరమణ చేయుచున్న

శ్రీ ఎం.సుబ్రహ్మణ్యం రాజు గారికి,

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి వారిఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని, వీరి శేష జీవితం సుఖసంతోషాలతోవర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాము.

శ్రీ పుసగల రాధాకృష్ణమూర్తి
జూనియర్ సహాయకులు
శ్రీ మల్లికార్జునస్వామి
కామాక్షితాయి దేవస్థానం,
జొన్నవాడ

పోలేపెద్ది రమేష్
శ్రీ మల్లికార్జునస్వామి
కామాక్షితాయి దేవస్థానం,
జొన్నవాడ

మోతీవ్ సంవత్సర శుభాకాంక్షలు — సెల్: 94401 96421

శ్రీ వెంకటేష్ జ్యూయలరీ

కుడుపు వ్యాపారం

ప్రా: దాంతీం వెంకట సుబ్రహ్మణ్యం

11-104, మెయిన్ రోడ్డు, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, డా॥ ఆంజనేయులు కాంప్లెక్స్, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ☎ 08622-252018, 272293

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...

గుత్తికొండ శ్రీరాములు విద్యా సంస్థలు

K.G. to P.G

School, Jr.College, Degree College, P.G.Centre

రామచంద్రాపురం, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా - 524 305

ఫోన్ : 08622 - 273336, Cell : 9440324449, 9440764864, 9440216249

రైలు! రైలూ!!

4వ పేజీ కొరవ

అయింతే ఈ మధ్య ఈ పార్కు సెక్స్ వర్కర్లకు కేంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పార్కును తీసి పెడుతున్నారు. దీంతో సాయంత్రం 6గంటల వరకు సందర్శకులెవరూ లేక సెక్స్ వర్కర్లతో పార్కు కళకళలాడుతుంది. చెట్ల పొదలమాటున శృంగార క్రీడలన్నీ జరిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా నిర్వాహకులకు ఈ వ్యవహారాలేవీ పట్టడం లేదు. కాలేజీ పిల్లలు కాలేజీలు ఎగ్గొట్టి ఇంటలు ఇంటలుగా పగటిపూట పార్కులలో కనపడుతున్నారు. శని, ఆదివారాల్లో ఉదయం పూట పార్కుకు వెళ్లిన కుటుంబాలకు సెక్స్ వర్కర్ల మూలంగా పిల్లలను పార్కులో కలియతిరగనీయను సాహసించాల్సి వస్తుంది. గతంలో పోలీసులు ఒకసారి పార్కుపై దాడిచేసి సెక్స్ వర్కర్లను అరెస్ట్ చేశారు. తర్వాత ఊరుకోవడం వల్ల సెక్స్ వర్కర్ల ఇష్టారాజ్యమయ్యింది. పార్కు లీజుదారులు తమ నిర్వహణలో పార్కును ఎటువంటి అభివృద్ధి చేయలేదు. కంప్యూటర్ గేమ్స్, స్విమ్మింగ్ పూల్, జెయింట్ వీల్, క్యాంటీన్‌లు పెట్టుకొని లాభాలు గడిస్తున్నారనే తప్ప ఒక కొత్త మొక్కను పెంచే ప్రయత్నం చేయడం లేదు. స్కేటింగ్ రింగ్ వద్ద కమ్ములు తుప్పు పట్టిపోయినా పట్టించుకోవడం లేదు. లైట్లు అన్నీ వెలిగించక పోవడం వల్ల చీకటి పడ్డాక కూడా సరసులకు అన్ని వసతులు చిల్డ్రన్స్ పార్కులో అందుబాటులో వుంటున్నాయి.

రక్తనిధి

4వ పేజీ కొరవ

రెండు అంబులెన్స్‌లున్నాయి. ఈ ఆస్పత్రిలలో గదులను, ఆపరేషన్ థియేటర్లను అద్దెకు వాడుకొనే డాక్టర్లకు ఎప్పుడు రక్తం కావాల్సినా ఆయన అందుబాటులో వుంచుతున్నారు. మిగతావాళ్లకు ఆ గ్రూపు రక్తం లేదని చెబుతున్నారు. బోర్డుపై ప్రదర్శిస్తున్న స్టాకు వివరాలు బ్యాంకులో నిల్వ వుంటున్న మొత్తాలకు తేడా వుంటుంది. రక్తదానం పట్ల చైతన్యం రావడం వల్ల ఎక్కువ మంది రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ వద్ద స్వయంగా, లేదా వారు నిర్వహిస్తున్న శిబిరాల వద్దకు వెళ్లి రక్తమిస్తున్నారు. దీన్ని శాస్త్రీయ పద్ధతుల్లో శుభ్రపరచి ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి అందించాల్సిన మహత్తర ఆశయంతో నిర్మించిన బ్లడ్‌బ్యాంక్‌ను నిర్వాహకులు భ్రష్టు పట్టించడం తగదు.

గర్భగుడి

4వ పేజీ కొరవ

నగరంలో ఏర్పాటు చేసే సభా కార్యక్రమాల ఖర్చుల ఓచర్లకు సైతం కార్పొరేషన్ ఖజానాలో నుంచి చెల్లింపులు చేయడం విశేషం.

వాస్తవానికి కార్పొరేషన్‌లో జరిగే పనులు, వాటి ప్రగతి బిల్లుల చెల్లింపు వ్యవహారాలన్నింటిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పర్యవేక్షించాలి. కాని వీరు కార్పొరేషన్ కార్యాలయంలో అడుగు పెట్టకుండా వుండేందుకు మూడు నెలల కొకసారి ఈ శాఖాధికారులకు 40వేల రూపాయలు ఉమాపతి ఇచ్చేవారట. దీని వల్లే ఇంత జరిగినా విజిలెన్స్ అధికారులు కార్పొరేషన్ కార్యాలయంలో కాలు మోపనట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఎసిబి అధికారులు ప్రభుత్వానికి పంపిన నివేదికలో వ్రాసి పంపారు.

ఓవర్ యాక్షన్

4వ పేజీ కొరవ

సులే గేట్లు తోసేసి సిఐ సమక్షంలోనే ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు రెచ్చిపోయి విద్యార్థులను గొడ్లను బాదినట్లు బాదారు. దీంతో విద్యార్థులు సందులు గొందుల్లో పడి పరుగెత్తారు. మళ్లీ గుమికూడి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలిచ్చేసరికి జాయింట్ కలెక్టర్ వద్దకు పోనిచ్చారు. జాయింట్ కలెక్టర్ రామయ్య తనకు వ్యతిరేక నినాదాలిచ్చారని వీరిని కసురుకున్నారు. స్కాలర్‌షిప్‌లు 15రోజుల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్కాలర్‌షిప్‌ల కోసం ఇప్పటికే పలుసార్లు బిసి విద్యార్థులు ధర్నా చేశారు. కలెక్టర్‌కు స్వయంగా తెలియజేయను కలెక్టరేట్‌కు వస్తే పోలీసులు వీరబాదుడు బాదారు. విచిత్రమేమంటే ఈ పోలీసు అధికారులంతా బిసిలే! అధికారముందని ఇలా చేస్తే ఎలా సార్? ఏదైనా వ్యవహారంలో బాధితులు రెచ్చిపోక ముందే పోలీసులు రెచ్చిపోవడం ఈ మధ్య ఎక్కువయ్యింది. ఇది సరైన పద్ధతి కాదు సిఐ గారూ!

దాదాగిరి

4వ పేజీ కొరవ

కోవడం లేదు. ఈ మొత్తాలు ఇవ్వకుంటే ఏదో ఒకటి చేస్తామని బెదరిస్తున్నారు. కొందరు అధికారుల బలహీనతలు ఎత్తి చూపుతూ వివరాలన్నీ సేకరించామని, ఫిర్యాదులు చేస్తామని, కరపత్రాలు ముద్రిస్తామని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. లేనిపోని న్యూసెన్స్‌లెందుకొని ఈ మొత్తాలు ఇచ్చేస్తుండడంతో వీరి పని జల్సాగా వుంది. సోమశిల, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల కార్యాలయాలలో వీరి దబాయింపు జాస్తిగా వుంది. కొందరు కాంట్రాక్టర్లు కూడా వీరికి పెద్ద మొత్తాలిచ్చినట్లు తెలిసింది. గతంలో నెల్లూరు, గూడూరులలో మావోయిస్టుల పేరుతో వివిధ వర్గాల వద్ద చందాలు వసూలు చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయమై బాధితులు పోలీసులకు తెలియజేస్తే లేని పోని న్యూసెన్స్‌లు ఎదుర్కోవాల్సి వస్తుందని మౌనంగా వున్నారు. ఈ మౌనమే చందాలు వసూళ్లు చేస్తున్న వారికి వరమయ్యింది.

చిన్నదొర కన్నాజీ

4వ పేజీ కొరవ

నియమింపబడే అధికారిని రెకమెండ్ చేయాలన్న అనధికార నిబంధన వుంది. ప్రజా ప్రతినిధులు ఓకే అన్నాకే సిఐ, ఎస్‌ఐ పోస్టుల్లో ఇటీవల నియామకాలు జరిగిన విషయమూ పాఠకులకు విదితమే. కన్నాజీ రావుకు రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఎమ్మెల్యే ఖద్దర్స్ కన్నాజీ రావును నెల్లూరుకు బదలీ చేయమని పోలీసు ఉన్నతాధికారులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. నాలుగైదు నెలలుగా ఖాళీగా వున్న డిఎస్పీ పోస్టులో డైరెక్ట్ రిక్రూటీని వేస్తే నగరంలో శాంతి భద్రతల సమస్యలన్నీ ఒక కొలిక్కి వచ్చేవి. పాతకాపునే నియమించడం మూలంగా పాత పరిస్థితులే మళ్లీ పునరావృతమవుతాయి. అయినా అధికారం వున్న వాళ్లదే రాజ్యం. మనమేం చేద్దాం.

కరెంటు బిల్లులు

5వ పేజీ కొరవ

సన్నాహాలు మొదలయ్యాయి. ఇటీవల దుర్గంపై అతిథి గృహం నిర్మించేందుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ఆమోదం తెలిపారు. అరు లక్షల వ్యయంతో అతిథి గృహంతో బాటు జడ్పీ నిధులతో దుర్గం కొట్టి వద్ద అన్ని హంగులతో అరుగు నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. చారిత్రక సంపద, ప్రకృతి రమణీయతతో అలరారే దుర్గంకు కొత్త శోభ చేకూరుతుండడం పట్ల ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 11 ఏళ్ల క్రితం అప్పటి శాసన సభ్యుడు మాదాల జానకిరాం దుర్గంపైకి ఊరు రోడ్డు నిర్మింప చేశారు. అతిథి గృహ నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ కనపర్చి నిధులు విడుదల చేయించారు. రోడ్డు పనులు పూర్తయినా అతిథి గృహం మాత్రం అసంపూర్తిగానే మిగిలి పోయింది. ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు కృషి ఫలితంగా దుర్గంకు కొత్త అందాలు రాబోతున్నాయి. పచ్చని చెట్లు, జలపాతాలు, సెలయేరులు, అరుదైన ఔషధ మొక్కలతో భాసిల్లుతున్న ఉదయగిరి దుర్గం విజయ నగర రాజులు, నవాబుల చరిత్రకు సాక్ష్యంగా నిలిచి వుంది. దుర్గంపై వున్న చిన్న మసీదు, పెద్ద మసీదు, షీష్ మహల్, బురుజులు శిథిలావస్థకు చేరుతున్న దశలో వీటిని పరిరక్షించి ముందుతరాలు వీటి ప్రాశస్త్యం తెలుసుకొనేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతో వుంది.

కయ్యాల టీచర్లు

5వ పేజీ కొరవ

పడాల్సి వస్తుంది. ఆర్టీసి బస్టాండ్‌లో గతంలో క్యాంటిన్ వుండేది. రెండు నెలలుగా దీన్ని తెరవక పోవడంతో చెన్నై, తిరుపతి, విజయవాడ, నెల్లూరు వెళ్లే బస్సులు బస్టాండ్‌కు రాక బయట హోటళ్ల వద్ద కాసేపు ఆపి ముందుకెళ్లి పోతున్నారు. బస్సుల కోసం బస్టాండుకు దూరంగా వుంటే హోటళ్ల వద్దకు జరం పరుగులు తీయాల్సి వస్తుంది. సూపరింటెండెంట్ కుంటి సాకు పెంటనే తెరిపించి బస్సులు బస్టాండ్‌లోకి వచ్చే విధంగా ఆర్టీసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అల్లుడా? మజాకా??

9వ పేజీ కొరవ

సన్నాళ్లు చెప్పా అది ఆమెకు వర్తించదు న్నాడు సింగ్. 'నక్షత్ర' బ్రాండ్ మగాలకు అంబాసిడర్‌గా పనిచేసిన ఐశ్వర్య.. ఆ పేరుతో తన మేనేజర్ తీస్తున్న సినిమాలో మాత్రం అవకాశం పొందలేక పోయింది. ఇప్పుడిదే బాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయ్యింది.

ఆంత్ర

9వ పేజీ కొరవ

స్తున్నా పెళ్లి రోజు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నా ఈ పెళ్లితో నాపై పచ్చిగా రూమర్లకు తెర పడుతుందని భావిస్తున్నా అయితే పర్వీన్ సినిమా వప్పుకోదు. ఆమె ఓ నర్సరీ స్కూలులో టీచర్‌గా పనిచేస్తోంది. సెలీనాతో ఎఫైర్ అంశం మమ్మరంగా ప్రచారంలోకి వచ్చినందునే పర్వీన్‌తో హుషారు పెళ్లి ప్రపోజల్ పెట్టారంటున్నారు. బ్యాడ్‌లక్ సెలీనా..!

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో



NAAZ LODGE

A/C మరియు Non A/C

Cell : 94402 07467
PH : 08622-253134

K.M. EDUCATIONAL INSTITUTES

Global INTERNATIONAL SCHOOL
BOMBAY ROAD, BUCHI

GLOBAL INTERNATIONAL SCHOOL, BUCHIREDDYPALEM



గత 31 సంవత్సరాలుగా మా అభివృద్ధిని కాంక్షిస్తూ మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మా మిత్రులు, శ్రేయోభిలాషులు, డిస్ట్రిబ్యూటర్లు, మేధావులు, ఖాతాదార్లకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

జమీలా మహల్ - నాజ్ ఏ/సి. థియేటర్స్
నాజ్ డెంటల్ క్లినిక్ & నాజ్ ఏ/సి. లాడ్జి
గ్లోబల్ ఇంటర్‌నేషనల్ స్కూల్
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు.

Chaupati Restaurant
MULTICUISINE
Pogathota, Nellore. ☎ 2329601, 2349679

• INDIAN • CHINESE • TANDOOR • MEALS
• NELLORE DUM BIRIYANIES • ICE-CREAMS
Carry Home
HOME DELIVERY CALL
☎ 2336889
Undertake OUT-DOOR CATERING Contact : 98488 11973, 98484 44582

Venkataramana Vilas
Padmavathi Fast Foods
High Quality Pure Vegetarian
TIFFIN, COFFEE, MEALS, ICE-CREAMS & COOL DRINKS
POGATHOTA, NELLORE. ☎ 2328659, 2349677

నిడిగుంటపాళెంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



ననమాల సుందరరామిరెడ్డి గారు

పాబోలు, ఓగిరాల మరియు శ్రీరామ్ ఛారిటబుల్ ట్రస్ట్

(A Unit of మాడరన్ 'ఐ' హాస్పిటల్, నెల్లూరు) ఆధ్వర్యములో

D.B.C.S. నెల్లూరు వారి సహకారముతో....

ననమాల సుందరరామిరెడ్డి గారి జ్ఞాపకార్థం

వారి కుమారుడు

డా॥ ననమాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, M.D., FACC., FCCP.,

Chairman of the Board

DESERT VALLEY HOSPITAL, CALIFORNIA, U.S.A.

నిర్వహించు

మెగా ఉచిత నేత్ర I.O.L. శస్త్ర చికిత్సా శిబిరం

3-1-2006 తేది మంగళవారము ఉ॥ 9 గం॥ల నుండి

జిల్లా పరిషత్ హైస్కూల్, నిడిగుంటపాళెం,

వెంకటాచలం మండలం, నెల్లూరు జిల్లా నందు నిర్వహించబడును.

నేత్ర శస్త్ర చికిత్సా శిబిరం ప్రారంభకులు:

శ్రీ యం.రవిచంద్ర గారు, ఐ.ఎ.ఎస్.,

District Collector, Magistrate and Chairman,
D.B.C.S. Programme, Nellore

నేత్ర శిబిరమునకు వచ్చిన వారికి వస్త్ర దానము
మరియు అన్నదాన కార్యక్రమ ప్రారంభకులు:

శ్రీమతి యం. పద్మావతి రవిచంద్ర గారు,
M.A. LLM., P.G.Dip. In Human Right Law

శిబిరం ప్రత్యేకతలు

1. ప్రఖ్యాత కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు ఉచితముగా చేయబడును.
2. ఈ శిబిరంలో కంటి శుక్లమునకు ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి "మాడరన్ 'ఐ' హాస్పిటల్" & రీసెర్చ్ సెంటర్, క్యాంప్ సెక్షన్, మమతా నర్శింగ్ హోమ్, నెల్లూరు నకు తీసుకొని పోయి అదేరోజు ఉచితముగా కంటి ఆపరేషన్లు చేయబడును.
3. ఆపరేషన్ చేయించుకునే వారికి "మాడరన్ 'ఐ' హాస్పిటల్", క్యాంప్ సెక్షన్, మమతా నర్శింగ్ హోమ్, నెల్లూరు వరకు రానుపోను ఉచిత వాహన సదుపాయం కల్పించబడును.
4. ఆపరేషన్ చేయించుకునే వారికి భోజనము, మందులు, కంటి అద్దములు ఉచితముగా ఇవ్వబడును.
5. ఆపరేషన్ చేయించుకోదలచిన వారు తలస్నానము చేసి తమ వెంట దుప్పటి తీసుకొని రావలెను.

శిబిరంలో కంటి వైద్యసేవలు అందించు డాక్టర్లు

డా॥ పి.యల్.రావు, M.S., F.P.S.M. (Madural),
మెల్లకన్ను మరియు పిల్లల కంటి వ్యాధులు

డా॥ పి.భారతి, D.O., (Madural), F.A.M.S.(Coimbatore), F.P.M.S. (USA),
రెటినా మరియు లేజర్స్

డా॥ ఓ.గోపాలకృష్ణ, M.S., F.A.C.S. (USA),
యాంటీరియర్ సెగ్‌మెంట్ మరియు ఫ్యాకో సర్జరి

డా॥ బి.కృష్ణమూర్తి, B.Sc., M.B.B.S., D.O.,
కమ్యూనిటీ ఆప్తాల్మాలజి

డా॥ ఎస్.నాగేశ్వరరావు, B.Sc., M.B.B.S.,



ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నాము.

డా॥ ననమాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, M.D., FACC, FCCP.,
Chairman of the Board
DESERT VALLEY HOSPITAL, CALIFORNIA, U.S.A.